# ప్రతి ఇంటికి తాగునీరు : ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి




కమలాపురం, మేజర్‌న్యూస్ : త్రాగునీరు వచ్చే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి తెలిపారు. గురువారం కమలాపురం నగర పంచాయతీలో వాటర్ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. అనంతరం నగర పంచాయతీ కార్యాలయంలో చైర్పర్సన్ మార్పురి మేరీ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మొదటగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలిపారు. నగర పంచాయతీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని డ్రైనేజ్ నీరు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని ప్రజలు కౌన్సిలర్లు తమ దృష్టికి తీసుకు వచ్చారని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నగర పంచాయతీ పరిధిలో వీధిలైట్లు స్తంభాలు లేవని కౌన్సిల్ తెలపగా వెంటనే వాటిని పరిశీలిస్తామని ఆయన తెలిపారు. కౌన్సిల్ సమావేశం గాని అధికారులకు మెమొలు ఇవ్వాలని నగర పంచాయతీ కమిషనర్ను ఆదేశించారు. త్వరగా ఆర్ఓబి భూసేకరణ పనులు పూర్తి చేయాలని ఈ సంవత్సరం ఆఖరి కల్లా పనులు పూర్తిచేస్తే 2025 జనవరి నుంచి ఆర్ఓబి పనులు మొదలు పెడతామని రెండు సంవత్సరాల పనులు పూర్తయ్యే విధంగా పనులు చేయాలని కాంట్రాక్టర్ను కోరుతామన్నారు. కార్యక్రమములో మండల తాసిల్దార్ శివరాం రెడ్డి కమలాపురం నగర పంచాయతీ కమిషనర్, జగన్నాథం వైస్ చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి, నగర పంచాయతీ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఖాదర్ బాషా వాసుదేవ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, జంపాల నరసింహారెడ్డి, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


18
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శుక్రవారం 25 అక్టోబర్ 2024 : పేజీలు 8













# గ్రీవెన్స్ ద్వారా సమస్యలకు క్లియరెన్స్

## జనం కోసమే మన ప్రభుత్వం

### టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ నిబద్ధతతో ప్రజా సేవ చేసేందుకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పార్టీ కేంద్ర కార్యాలయాల్లోని ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రత్యేక గ్రీవెన్స్‌ను ప్రభుత్వం నడుపుతుందని, ఇందులో ప్రభుత్వంలో కీలకంగా ఉన్న మంత్రులతో పాటు పార్టీ నాయకులు కూడా పాల్గొని సమస్యలు పరిష్కారం చూపుతున్నారని టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ తెలియ జేశారు. గురువారం టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో ఆయన మంత్రి టీజీ భరత్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలు, దౌర్జన్యాలు ఎలా జరిగాయో గ్రీవెన్స్‌లో వస్తున్న ఫిర్యాదులు చూస్తే అర్థం అవుతుందని తెలియజేశారు. నేరుగా ప్రభుత్వంలో భాగస్వాములు అయిన వ్యక్తుల ద్వారా ఫిర్యాదులు అందుకుని పరిష్కారం చూపడం ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌లోనే జరుగుతుందనిఆయన తెలియజేశారు. పాలనలో చంద్రబాబు మార్క్ కనిపించేలా అధికారులు పారదర్శకంగా సమస్యల పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నామని, ఇక్కడికి వస్తున్న ఒక్కో సమస్య వైసీపీ పాలన లో రాష్ట్రంలో జరిగిన ఒక్కొక్క దౌర్జన్యానికి, అరాచకానికి, అన్యాయానికి అద్దం పడుతుందని ఆయన తెలియజేశారు. చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, అందుకే గ్రీవెన్స్ ద్వారా సమస్యలకు క్లియరెన్స్ ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలియజేశారు.

# అంతా మా ఇష్టం..

# మేమొచ్చినప్పుడే విధులు

### ఆ అధికారికి ప్రభుత్వ ఉద్యోగం అంటే లెక్కే లేదు...



ఉదయం 11:30 గంటలకు కూడా విధులకు హాజరుకాని సబ్‌రిజిస్టర్



అధికారి కోసం కార్యాలయం బయట వేచి ఉన్న ప్రజలు

బద్వేలు, మేజర్‌న్యూస్ : అంతా మాఇష్టం... మెమొచ్చినప్పుడే విధులు..మమ్మల్ని ప్రశ్నించే ధైర్యం ఎవరికి ఉంది.. అనే ధోరణిలో బద్వేల్ సబ్ రిజిస్టర్, కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించకుండా వారికి ఇష్టం వచ్చిన సమయంలో విధులకు హాజరవుతున్నారు. ఉదయం 11:30 సమయంలో నేటి సూర్య దినపత్రిక ప్రతినిధి కార్యాలయాన్ని విజిట్ చేయగా అక్కడ అంతా ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారి బదిలీలో భాగంగా జమ్మలమడుగు నుంచి బద్వేల్‌కు సబ్ రిజిస్టర్‌గా విధులు నిర్వహించేందుకు బాధ్యతలు చేపట్టారు. ఆయన బాధ్యతలు చేపట్టినప్పుడు నుంచి కార్యాలయానికి సమయపాలన పాటించకుండా ఇష్టం వచ్చినపుడు విధులకు హాజరవుతున్నారని పలువురు సూర్య ప్రతినిది ముందు వాపోయారు. అధికారికిగాని కార్యాలయ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మమ్మల్ని అడిగే ధైర్యముందా అనుకున్నారేమో కానీ ఆ అధికారులు. ఎంచక్కా విధులకు సమయపాలన పాటించకుండా ఇంటిదగ్గర సొంత పనుల్లో చక్కబెట్టుకొని వారికి సమయం కుదిరినప్పుడే ఇక్కడి కార్యాలయానికి వచ్చి అధికారులు విధులకు హాజరవ్వడం విశేషం. ఈ కార్యాలయం పరిధిలో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కార్యాలయంలో పనుల నిమిత్తమై వచ్చి అధికారుల కోసం వేచి ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది అధికారులు వస్తారు..మా పనులు ఈరోజైనా అయిపోతాయనే ఆలోచనతో సుదూర ప్రాంతాల నుండి సంకలో కాగితాల సంచి పట్టుకొని కార్యాలయంలోని కుర్చీ.. గుమ్మం వైపు..వచ్చే.. పోయేవారి వైపు చూస్తూ ఉన్నారు. ఆ అమాయక ప్రజలు, కానీ వారికి ఎంత సేపు చూసినా ఎదురు చూపులు తప్ప అధికారులు నిర్ణీత సమయంలో వచ్చింది లేదు పనులు చేసింది లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇది తెలుసుకోవాలని ఉందా అయితే కడప జిల్లా బద్వేలు సబ్ రిజిష్టర్ కార్యాలయంలో చూస్తే

2లో

## పబ్బతి రాధాకృష్ణ మూర్తి జ్ఞాపకార్థం భవన నిర్మాణం కొరకు 20 వేలు విరాళం



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలో స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మించ తలపెట్టిన నూతన భవన నిర్మాణం కొరకు ఈ మధ్యనే మరణించి నేత్రదానం చేసిన పబ్బతి రాధాకృష్ణ మూర్తి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు దక్షిణామూర్తి 20 వేల రూపాయలు విరాళం గురువారం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా దక్షిణా మూర్తి మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్వహిస్తున్న నేత్ర సేకరణ, విద్యార్థులకు ఉచిత శిక్షణ, యువత, మహిళలకి నైపుణ్య శిక్షణ లాంటి సేవా కార్యక్రమాలకు నా వంతు సామాజిక బాధ్యతగా ఈ మొత్తాన్ని అందజేస్తున్నాను అని, భవిష్యత్‌లో మరింత సహాయ సహకారాలు అందజేస్తాను అన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పుట్టిన రోజు, జ్ఞాపకార్థాలు, వేడుకలు సందర్భంగా కూడా నూతన భవన నిర్మాణం కొరకు విరాళాలు అందజేయవచ్చు అని విరాళాలు అందజేయదలచుకున్న వారు 99665 09364కి సంప్రదించవలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో పరందామ రెడ్డి, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించండి



పులివెందుల,మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని పాత మార్కెట్ గల ఆంజనేయ స్వామి గుడి దగ్గర డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండి డ్రైనేజీ మురుగు నీరు అంతా ఆలయం లేక ప్రవేశించి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఈ సమస్యకు శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతూ టిడిపి రాష్ట్ర కార్యదర్శి తుగట్ల మధుసూదన్ రెడ్డి మరియు రాష్ట్రీయ శివాజీ సేన కడప జిల్లా అధ్యక్షుడు కోప్పుల శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రాముడికి గారికి వినతి పత్రం అందజేశారు అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ డ్రైనేజీ అస్తవ్యస్తం వల్ల మురుగు నీరు అంతా ఆలయంలోకి ప్రవేశించి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పనులను ప్రారంభించడానికి పులివెందుల మున్సిపాలిటీ నిధులు రావడం లేట్ అయితే తన సొంత నిధిని కేటాయిస్తానని వెంటనే డ్రైనేజ్ సమస్యకు శాశ్వతంగా పరిష్కరించాలని పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు గారికి చెప్పారు దీనికి సానుకూలంగా స్పందించిన కమిషనర్ రెండు రోజుల్లో పనులు మొదలుపెట్టి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హిందూ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఈరి బాల జోజి



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలం నుండి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఈరి బాల జోజి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినదని యుటిఎఫ్ మండల అధ్యక్షుడు జి బాల ఓబయ్య పేర్కొన్నారు జిల్లా యుటిఎఫ్ భవనంలో జరిగిన స్వర్ణోత్సవ మహాసభలో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది ఎన్నికైన బాల జోజి ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతా మన్నారు పలువురు మండల నాయకులు సమన్వయకర్తలు ఈశ్వర రావు జోజయ్య భాస్కర్ రెడ్డి శ్రీనివాసులు అభినందించారు

## ఆర్‌టిపిపిలోని ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలి: ఏఐటియుసి

### భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలిలి
### చీఫ్ ఇంజనీర్ భూ నిర్వాసితుల వినతి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : డాక్టర్ ఎం వి ఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో కాళీ ఉద్యోగాలకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి భూములు కోల్పోయిన వారికి 50 శాతం ఉద్యోగాలు కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పొన్న శివయ్య , ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి గంగా సురేష్‌లు కోరారు గురువారం ఆర్‌టిపిపిలో భూ నిర్వాసితుల సమా వేశం జరిగింది అనంతరం చీఫ్ ఇంజనీర్‌కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిపిపి నిర్మాణం కోసం రైతులు కన్న తల్లిలా చూసుకునే భూములను వదులుకున్నారన్నారు భూమి కోల్పోయిన వారికి 50 శాతం ఉద్యోగాలు కల్పిస్తామని జీవో 98 లో స్పష్టంగా ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉత్తర్వులను జెన్ కో యాజమాన్యం ప్రభుత్వాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా కాలయాపన చేస్తున్నాయన్నారు. ఆర్ టి పి పి లో జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్ ( జెపిఎ ) లు 300 పైగా ఖాళీలు ఉన్నా నోటిఫికేషన్ నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు 2011నుండి ఇప్పటివరకు ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని మరోవైపు దొడ్డి దారిన నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తూ భూ నిర్వాసితుల పొట్ట కొడుతున్నారన్నారన్నారు. కొంత మంది కాంట్రాక్టు ఉద్యోగులు చాలిచాలని జీతాలతో కొంతమంది ఎటువంటి ఉపాధి లేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఆర్టిపిపి ఉద్యోగాల భర్తీ కోసం ఉద్యోగ నోటిఫికేషన్ వచ్చేవరకు భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇచ్చేవరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## ముడుమాలలో రెవెన్యూ సదస్సులు



బ్రహ్మంగారి మఠం,మేజర్‌న్యూస్ : మండలంలోని ముడుమాల గ్రామపంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు ముఖ్యఅతిథిగా కడప జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అతిథి సింగ్ మరియు బద్వేల్ డివిజన్ ఆర్డీవో చంద్రమోహన్ బ్రహ్మంగారిమఠం తాసిల్దార్ దామోదర్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ హాజరయ్యారు ఈ రెవెన్యూ సదస్సులకు బ్రహ్మంగారిమఠం మండల టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి హాజరయ్యారు అనంతరం అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ఇన్చార్జి కలెక్టర్ అతిధి సింగ్ తో మాట్లాడుతూ సత్వరమే రీ సర్వేలో భూములు కోల్పోయిన వారికి మరియు హైవే రోడ్డు పనుల కొరకు రైతుల నుండి భూములు ప్రభుత్వం తీసుకున్న వారికి వెంటనే ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారాన్ని రైతులకు అందజేయాలని అధ్యక్షుడు చెన్నూరు సుబ్బారెడ్డి ఇంచార్జ్ కలెక్టర్ ని కోరారు ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం మండల టిడిపి నాయకులు మల్లెపల్లె సర్పంచ్ నారాయణ యాదవ్ ,ఎల్లటూరు సాంబశివరెడ్డి, మేకల సుధాకర్ యాదవ్, వీరయ్య, సన్నబోయిన శీను, స్థానిక సర్పంచ్ వేమిరెడ్డి ముని రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్,, రఫాయేలు, కలగొట్ల సిద్దయ్య, రమణయ్య, బాబు , శ్రీనివాసులు , ప్రసాదు గ్రామ ప్రజలు టిడిపి నేతలు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ కూలర్ వితరణ



కలసపాడు మేజర్ న్యూస్ : ప్రభుత్వపాఠశాలలకు తమ వంతు సహకారం అందించాలనే సదుద్దేశ్యంతో రిటైర్డ్ ఉపాధ్యాయులు చెముడూరి నాగేంద్రరావు,నూతలపాటి హరిప్రియ దంపతులు వాటర్ కూలర్ అందించడం అభినందనీయమని ఎస్టీయు రాష్ట్రఅదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి,ప్రధానోపాధ్యాయుడు ఎస్.కమాల్ పేర్కొన్నారు. మండలంలోని ఎగువరామాపురం నందలి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల కోరిక మేరకు గురువారం నాగేశ్వరరావు దంపతులు పాఠశాలకు వాటర్ కూలర్ యంత్రాన్ని విరాళంగా అందించారు. ఈ సం ధర్భంగా రమణారెడ్డి,కమాల్ లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించడం సంతోషదాయ కమన్నారు. ఇలాంటి వారిని మిగిలిన వారు కూడా ఆదర్శంగా తీసుకుని పాఠశాలల అభివృద్ధికి చేయూత అందించాలన్నారు. దాతలు నాగేంద్రరావు, హరిప్రియలు మాట్లాడుతూ చాలాకాలం పాటు తాము పనిచేసిన స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలకు తమవంతు సహకారం అందించాలన్న సదుద్దేశ్యంతో వాటర్ కూలర్‌ను అందించామన్నారు. రాబోవు కాలంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమవంతు మరింత సహకారం అందిస్తా మన్నారు. ఈకార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అదనపు ప్రధానకార్యదర్శి ఎస్.వి. సత్యనారాయణ,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, బ్రహ్మారెడ్డి, సత్య నారాయణ, శ్రీలత, మాధవి, రమణ, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## అంతా మా ఇష్టం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు ఎదురు చూపులు ఎలా ఉంటాయో తెలుస్తోంది. సబ్‌రిజిష్టర్ కార్యాలయంలో ఆరు మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యాలయం ప్రతినిత్యం జనాలతో కిటకిటలాడుతుంది. ఒక్క రోజు రాకపోయినా వందల మంది పనులు ఆగిపోతాయి. మా పనులు ఆగిపోవు కదా అనుకున్నారేమో అక్కడి అధికారులు. సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో11:30 గంటలకు ఒక్క సీనియర్ అసిస్టెంట్, ఓ ప్రయివేటు వ్యక్తి విధులు నిర్వహిస్తున్నారు. తప్ప మిగిలిన సబ్ రిజిష్టర్‌తో సహా విధులకు కార్యాలయ సిబ్బంది రాకపోవడంతో కార్యాలయం అంతా నిశ్శబ్దం. సబ్ రిజిష్టర్ ఎప్పుడొస్తారని కార్యాలయంలో కుర్చీ, గుమ్మం వైపు, మరో వైపు వాచి వైపు చూసుకోవాల్సి వచ్చింది అక్కడి జనాలకు. ఎన్నో వ్యప్రయాసాలకు ఓర్చి ఇక్కడికి వస్తే సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది ఎప్పుడు పడితే అప్పుడు వీధులకు హాజరు కావడంతో పనులు ఆలస్యం అవుతున్నాయని ప్రజలు ఎక్కడున్నావ్ ప్రైవేటు ఉద్యోగిని సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది రాలేదని అడగ్గా సైట్ విజిట్‌కి వెళ్ళారని చెప్పడం కోసమెరుపు. అధికారి వచ్చిన తర్వాత అయినా ఏవో సాకులు చెబుతూ సర్వర్ పనిచేయ లేదు అంటూ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. విధులకు సమయపాలన పాటించకుండా ఇష్టాను రీతిలో కార్యాలయానికి వస్తున్న విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పం దించి విధులకు సమయపాలన పాటించనిఅధికారులపైచర్యలు తీసుకొని జనాలకు మెరుగైన సేవలు అందించాలని కోరుతున్నారు.

## రీ సర్వేలో భూ సమస్యల పరిష్కారం

### కొప్పోలిలో గ్రామసభ – తాసిల్దార్ శ్రీవాణి




వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కొప్పోలి గ్రామంలో గ్రామ సభ నిర్వహించిన వల్లూరు తాసిల్దార్ శ్రీవాణి, ప్రభుత్వ ఆదేశాల మేరకు రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలు పరిష్కార కార్యక్రమం లో 13 మంది సమస్యల పరిష్కారానికి అర్జీలు తీసుకున్నట్లు తెలిపిన తాసిల్దార్ శ్రీవాణి, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే వెళ్లి గ్రామసభ నిర్వహించడం జరిగిందన్నారు, రీ సర్వేలో భూ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర రెడ్డి, మండల సర్వేర్ హరి ప్రసాద్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దర్ పార్వతి, వీఆర్వో శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయమును ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



రాజంపేట, మేజర్ న్యూస్: స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి గురువారం ఆకస్మిక తనిఖీ చేసారు. ఏపీఐఐసీ భూముల అక్రమంగా రిజిస్ట్రేషన్ గురించి నిన్న టిఎన్ ఎస్ఎఫ్ నాయకులు, టీడీపీ నాయకులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు. గతంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మండలంలోని మన్నూరు, బోయినపల్లి, తాళ్ళపాక, మదనగోపాలపురం రెవెన్యూ గ్రామాలలో ప్రభుత్వ భూముల గురించి పలు పిర్యాదులు వస్తుండడంతో ఆమె ఒక్కరే రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఎంపీడీవో



రాజంపేట: మేజర్ న్యూస్ రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని గురువారం రాజంపేట ఎంపీడీవో వరప్రసాద్, కార్యాలయ ఏవో బాల మునిస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రాజంపేట ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో వరప్రసాద్ కార్యాలయ ఏవో బాల మునిస్వామిని వెంటబెట్టుకుని ఆకేపాడుకు వెళ్లి ఎమ్మెల్యే ఆకేపాటిని కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి గురించి వారు చర్చించారు.

# జిల్లా ప్రధమ మహాసభను విజయవంతం చేయండి : సిపిఎం



రాజంపేట, మేజర్ న్యూస్ ఈనెల 27వ తేదీన రాయచోటిలో జరిగే సిపిఎం జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవికుమార్, పంది కాళ్ళ మణి కోరారు. స్థానిక రాజంపేట సిపిఎం కార్యాలయం లో గురువారం విలేఖర్లు సమావేశంలో రవికుమార్, మణి మాట్లాడుతూ 27వ తేదీ ఆదివారం ఉదయం 10 గంట లకి ర్యాలీ 11 గంటలకు బహిరంగ సభ ఈ బహిరంగ సభకు సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గఫూర్, జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర కమిటీ సభ్యులు వి వెంకటేశ్వర్లు గార్లు హాజరవుతున్నారన్నారు జిల్లాలోని కార్మిక సమస్యలు. రైతాంగ సమస్యలు గ్రామీణ ఉపాధి హామీ సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను తన చేతుల్లోకి తీసుకొని అన్ని రంగాల కార్మికు లను, ప్రజలను రాజకీయ వేధింపులకు గురిచేస్తున్నారన్నారు సమావేశంలో పార్టీ సభ్యులు కోలా రమణ, ఎ సుజాతమ్మ పాల్గొన్నారు.

# రీ సర్వేతో ఏర్పడ్డ

## భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

రామాపురం మేజర్ న్యూస్: గ్రామంలో ఇటీవల జరిగిన రీ సర్వేతో ఏర్పడ్డ భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందని తాసిల్దార్ రామాంజులు అన్నారు మండలంలోని గువ్వల చెరువులో గురువారం రీ సర్వేలో ఏర్పడ్డ భూ సమస్యలపరిష్కారానికి గ్రామ సభ ఏర్పాటు చేశారు సందర్భంగా ఆయనమాట్లాడుతూ గువ్వల చెరువు గ్రామంలో ఇటీవల కాలం లో 857.13 ఎకరాలు భూమిని రీ సర్వే చేయడం జరిగింది ఈ రీసర్వే వల్ల గ్రామ ప్రజలకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న గ్రామ సభ దృష్టికి తీసుకురావా లని సమస్య పరిష్కరించడానికి రెవెన్యూ అధికారులు సిద్ధంగా ఉన్నారు కార్యక్రమంలో ఈ రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ కృపావతి ఆర్ఐ మండల సర్వేయర్ వీఆర్వో స్థానిక నాయకులు హరి ప్రసాద్ శివయ్య పాల్గొన్నారు

# కూటమి పాలనలో డీలర్ల వ్యవస్థకు పూర్వవైభవం

## రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.లీలా మాధవరావు



మదనపల్లె,మేజర్ న్యూస్ : 1983కు పూర్వం నామమాత్రంగా ఉన్న ప్రజాపంపిణీ వ్యవస్థను నందమూరి తారక రామారావు దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.లీలా మాధవరావు పేర్కొన్నారు.గురువారం ది జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం నిర్వహణదారుల సంక్షేమ సమైక్య అన్నమయ్య జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం సమావేశం స్థానిక సీఎస్ఐ ఫంక్షన్ హాల్ నందు జరిగింది.గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డి.లీలా మాధవరావు,అతిథులుగా జిల్లా కన్వీనర్ గోపాల్ రెడ్డి,జిల్లా గౌరవ అధ్యక్షులు కళాధర్,పట్టణ అధ్యక్షులు ఖాసిం, మండల అధ్యక్షులు కృష్ణమూర్తి హాజ రయ్యారు. ఈ సందర్భంగా లీలా మాధవరావు మాట్లాడుతూ ఈ ఎడాది డిసెంబర్ నుంచి ఎండియు వాహనాలను రద్దుచేసి రేషన్ డీలర్లు ద్వారానే నిత్యావసర సరుకులు పంపిణీ చేయనున్నారని ప్రకటించారు. గ్రామీణ ప్రాంత డీలర్లకు 7500 రూపాయలు, పట్టణాల్లో 10 వేల రూపాయలు గౌరవ వేతనం ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని వివరించారు. జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర అధ్యక్షులకు మరియు జిల్లా కలెక్టర్,తహాశీల్దార్ల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.డీలర్లందరూ సంఘటితంగా ఉన్నప్పుడు మాత్రమే సమస్యలను పరిష్కారం చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అనంతరం టిడిపి నాయకులు ఆర్.జె. వెంకటేష్, నాదెండ్ల విద్యాసాగర్ మాట్లాడుతూ డీలర్లకు ప్రజలతో మంచి సంబంధాలు ఉండేవని గౌరవప్రదంగా వున్న వ్యవస్థను గత ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందని ఆరోపించారు.ప్రతి రేషన్‌డీలర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని, ప్రతి షాప్‌కు 700 కార్డులు ఉంచాలన్నారు.కామకోటి ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎండీయూ వాహనాలను తీసుకురావడం అనాలోచిత నిర్ణయం అన్నారు. డీలర్లకి కమీషన్ తోపాటు జీతం ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు డి.లీలా మాధవరావు, తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి దాసిరిపల్లి జయ చంద్రారెడ్డికి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీలర్లు సంఘం నాయకులు సుధీర్, రఘు, ముంతాజ్, డి.కవిత ఖలీల్, వి.కిషోర్ కుమార్ అన్నమయ్య జిల్లా రేషన్ షాపుల డీలర్లు పాల్గొన్నారు.

# అమ్మపేరు మీద మొక్క నాటడం సామాజిక బాధ్యత




మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వం,క్రీడా మంత్రిత్వ శాఖ,నెహ్రూ యువ కేంద్రం కడప శాఖ యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అమ్మపేరు మీద ఒక మొక్క నాటు దాం (ఎక్ పేడ్ మా కె నామ్) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాతృమూర్తి అయినటు వంటి అమ్మపేరు మీద పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్ మాట్లాడుతూ నేల తల్లిని సంరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ మాతృమూర్తి అయినఅమ్మపేరు మీద మొక్క నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలన్నారు. మొక్క లు పెంచడం వల్ల సకాలంలో వర్షాలు కురుస్తాయి,వాతావరణంలో కాలుష్యాన్ని తగ్గించవచ్చునన్నారు. అనంతరం బీసీ హాస్టల్ వార్డెన్ వెంకటేష్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామాల్లో, పట్టణాలలో చెట్లను విచక్షణరహితంగా నరకడం వలన కలిగే అనర్ధాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ హాస్టల్ వార్డెన్ రాంప్రసాద్, డి.ఎం.అభినయ్ కాంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సి.ఎస్.ఈ,మిట్స్ కాలేజ్, ఎస్.ప్రభాకర్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ గవర్నమెంట్ హాస్పిటల్,బ్లాక్ బెల్ట్స్ టీ.మహేశ్వర్, ఎస్.మోహిబుల్ రెహ్మాన్, ఎస్.కాలేషా మస్తాన్, ఎస్.మహమ్మద్ ఉమర్, కె.లాస్య, టి.తేజిత్, కె.తనుష్‌కుమార్ రెడ్డి, ఎస్.జైత్ర మాదు, యువత, బీసీ హాస్టల్ విద్యార్థులు, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకే బాణాసంచా విక్రయాలు

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : బాణాసంచా విక్రయించే వ్యాపారులు అనుమతితోపాటు భద్రతా ప్రమాణాలు పాటించాలని మదనపల్లె అగ్నిమాపకశాఖ అధికారి శివప్ప సూచించారు. మదనపల్లె పరిధిలో 43 షాపుల ఏర్పాటు చేయడానికి అనుమతులు వున్నాయని తెలిపారు.పట్టణంలోని మిషన్ కాంపౌండ్ నందు 18,టిప్పు సుల్తాన్ మైదానంలో 18, సిటిఎంలో 2, అంగళ్లలో 5షాపులకు అనుమతినివ్వడం జరిగిందని వెల్లడించారు.అగ్నిమాపక విభాగం నుంచి ఎన్డీసీ పొందాలని, దీంతో పాటు స్థల యజమాని అనుమతి పత్రం తప్పక ఉండాలని తెలిపారు.ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు ఇసుక, నీరు, ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా చూసుకోవడం, వీలైనంత వరకు వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని విశాలమైన ప్రదేశాల్లో నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా బాణాసంచా వ్యాపారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని వివరించారు.

# తన కుమారుడిని సీఎంకి పరిచయం చేసిన ఎమ్మెల్యే జహా



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మదనపల్లె ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా తన కుమారుడు, టిడిపి యువనేత జునైద్ అక్బరీని గురువారం పరిచయం చేశారు. విజయవాడలో ముస్లిం మైనార్టీ రౌండ్ టేబుల్ సమా వేశం అనంతరం సీఎం చంద్రబాబుతో జునైద్ అక్బరీని మాట్లాడించారు. ఇందులో భాగంగా సీఎం ఎమ్మెల్యేని,ఆయన కుమారుడు జునైద్ అక్బరీని ఆప్యాయంగా పలకరించారు. టిడిపి కార్యక్రమాల్లో పాల్గొంటూ, పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషికి యువనేతను సీఎం ప్రశంసించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు జునైద్ అక్బరీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయాలను ప్రభావితం చేసిన వారిలో ఒకరని,వయసు మీద పడినప్పటికీ ఏపీ అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువమంత్రి నారా లోకేష్ స్ఫూర్తిగా తీసుకొని, ఎమ్మెల్యే షాజహాన్ బాషా అడుగుజాడల్లో నడుచుకొని ప్రజాసేవకు పునరంకిత మవుతానని,టిడిపి బలోపేతానికి నిర్విరామ కృషి చేస్తానని వెల్లడించారు.

# యువత తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలి

## - వన్ టౌన్ సీఐ చాంద్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : యువత తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలని వన్ టౌన్ సీఐ చాంద్ బాషా పేర్కొన్నారు. గురువారం పట్టణం లోని ఎన్జీవో హెూం పక్కన ఎస్.ఎం.డి బ్రదర్స్ ఆధ్వర్యంలో రూపొందిన మాషా అల్లా బిర్యానీ సెంటర్ ప్రారంభోత్సవానికి సీఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చాంద్ బాషా మాట్లాడుతూ ప్రస్తుతం యువత తమ అభిరుచి మేరకు రంగాలను ఎంచుకొని అందులో విజయవంతం కావాల న్నారు. ఎస్.ఎం.డి బ్రదర్స్ రూ.99లకే దమ్ బిర్యానీ అందించడం హర్షణీయ మన్నారు. మాషా అల్లా బిర్యానీ సెంటర్ వ్యాపారం పరంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం బిర్యానీ సెంటర్ నిర్వాహకులు ఎస్.అక్బర్ బాషా మాట్లాడుతూ కేవలం రూ.99లకే రుచికర మైన బిర్యాని పట్టణ ప్రజలకు అందించడం మా ప్రత్యేకత అన్నారు.తమ హెూటల్ వంట కాల రుచులను ప్రజలు ఆస్వాదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాసిర్,సాధిక్,డ్యాన్స్ రెడ్డెప్ప,కోన భాస్కర్, నాగరాజ, చంద్ర నాయక్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన కొండూరు శరత్ కుమార్ రాజు



రాజంపేట, మేజర్ న్యూస్ గురువారం అమరావతి సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆంధ్ర ప్రదేశ్ క్షత్రియ ఫెడరేషన్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సమావేశం లో ఉద్దేశించి కొండూరు శరత్ కుమార్ రాజు ముఖ్యమంత్రి దృష్టి కి పలు అంశాలను తీసుకు వెళ్ళారు. ఇందులో భాగంగా రాజంపేట అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రాజంపేట ని జిల్లా కేంద్రంగా చేయాలని మరియు అన్నయమ్మ డ్యామ్‌ను పునర్నిర్మించి రాజంపేట రైతాంగాన్ని ఆదుకోవా లని కోరడం జరిగింది. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు అని తెలియజేయడం జరిగింది అని తెలియజేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ఛైర్మన్ పెద్ద బాబు, సెక్రటేరి డి.యస్.యన్ రాజు, ఉపాధ్యక్షులు డా. వర్మ, కిరణ్, శరత్ కుమార్ రాజు, కార్యవర్గ సభ్యులు రాజ బాబు, ఆంజనేయ రాజు, రామ రాజు, రాంబాబు, శివాజీరాజు, రఘురామ రాజు, చిట్టి బాబు, విజయ్, గోపాల కృష్ణ రాజు పాల్గొన్నారు.

# కొలవల శివశంకర్ రెడ్డికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రెండు రోజుల క్రితం హైదరాబాదు లో ఓ ప్రైవేట్ కళాశాలలో చదువుతూ ప్రమాదవశాత్తు కాలేజీ బిల్డింగ్ పై నుండి పడి మృతి చెందిన వెంకట్ రెడ్డిపల్లికి చెందిన కొలవల మహేశ్వర్ రెడ్డి కుమారుడు కొలవల శివశంకర్ రెడ్డి(బన్నీ) పార్థివదేహానికి ఈరోజు ఉదయం వారి స్వగ్రామం నందు పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి,సర్పంచ్ హరి కృష్ణ రెడ్డి, యానాద్ రెడ్డి, చింతల రవి,తల్లెంభరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన కొట్టే శ్రీహరి



నందలూరు, మేజర్ న్యూస్ రాజంపేట నియోజకవర్గ జనసేన నాయ కులు కొట్టే శ్రీహరి వెలగపూడిలోని రాష్ట్ర సెక్రటేరియట్‌కు వెల్లి ముఖ్య మంత్రి నార చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకం గా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గా లలో యువత ఉపాధి లేక అధిక సంఖ్యలో గల్ఫ్ కు వెళుతున్నారు, వలసలు నివారించి ఇక్కడ ఉపాధి కల్పించమని కొరడం జరిగింది. అంతకు ముందు కొట్టే శ్రీహరి జలవనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడుని కలిశారు.మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యే కంగా నందలూరులోని బౌద్ధ రామల దుస్థితిని దృష్టికి తీసుకపోవడంతో ఆయన నేను రాజంపేట నియోజక వర్గంకు వస్తాను. అక్కడ అభివృద్ధికి నా వంతు సహ కారం అందిస్తామని తెలియజేశారు,.మంత్రి కందుల దుర్గేష్ కార్యలయంలో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసులుని, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీని మర్యద పూర్వకంగా కలిశారు.

# నీరు లేక ఇబ్బందిపడుతున్న గ్రామప్రజలు



ఓబులవారిపల్లి, మేజర్‌న్యూస్ రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబుల వారిపల్లి మండలంలోగత రెండు వారాల నుండి చిన్నంపల్లి అరుంధతి వాడలో మోటార్ చెడిపోయి నీరు లేక అరకొరగ వస్తున్న ప్రభుత్వ బడి మోటార్ దగ్గర నీరు పట్టుకుంటున్న అరుంధతి వాడ గ్రామస్తులు ఇకనైనా అధికారుల స్పందిం చి గ్రామాల్లో పర్యటించి మంచినీటి వసతి గురించి అధికారులు ఆలోచించాలని గ్రామస్తులు తెలుపుతున్నారు. పైఅధికారులు కనీసం నెలలో ఒకసారైనా మారు మూల గ్రామాల్లో పర్యటించి గ్రామ వసతుల గురించి పట్టించుకోని వాళ్లకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వంశపారంపర్యంగా సంక్రమించిన భూమిపై నాయకుల కన్ను

**- అధికారులు న్యాయం చేయాలని బాధితుల వేడుకలు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : 70 ఏళ్ల క్రితం ప్రభుత్వం పంపిణీ చేసిన ఒక ఎకరా 43 సెంట్ల భూమి సాగు చేసుకుని జీవనం సాగిస్తుంటే కొంత మంది దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని బెదిరింపులకు పాల్పడుతున్నారని తంబళ్లపల్లె నియోజకవర్గం, కురబలకోట మండలం, నందిరెడ్డిగారిపల్లి పంచా యతీ, బిడ్డలయానఇండ్లు చెందిన రాధ, జానకి, కవిత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూ ఆక్రమణలకు సంబంధించిన సర్వే నెంబర్ 90/1లో ఒక ఎకరా 43 సెంట్లు భూమిని దశాబ్దాలుగా తాము సాగుచేసుకుంటున్నామని వివరించారు.తండ్రి చెంబకూరు వెంకటరమణ ద్వారా వంశపారంపర్యంగా వీరికి సంక్రమించింది.ఈ భూమిలో ఇండ్లు కట్టుకొని, బోరు వేసుకొని వ్యవ సాయం సాగుచేసుంటున్నామని వారు తెలిపారు. ఈ భూమిలోనే తమ పెద్దల సమాధులు ఉన్నాయని బాధితులు వాపోతున్నారు. ఈ భూమిలో ప్రస్తుతం అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎర్రచందనం మొక్కలు 400 నాటడం జరిగిందని వారు తెలిపారు.ఈ భూమిపైన ఆధారపడి జీవనం సాగిస్తున్న తరుణంలో కొంద రు భూమిపై కన్నేసి ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆక్రమించడానికి ప్రయ త్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా పంటలు సాగు చేస్తున్నామని తెలిపారు. తమ భూమిలోకి వచ్చి భూమి చూట్టూ నాటడానికి రాతి కూసాలు తోలడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. పోలీసు, రెవెన్యూ అధికారులు తమ కు న్యాయం చేయాలని లేనిపక్షంలో ఆత్మహత్యే శరణ్యమని వారు వాపోయారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన చెంగారి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ జనసేన పార్టీ రాయలసీమ జోన్ ఎన్నికల కన్వీనర్ చెంగారి శివ ప్రసాద్ అన్నమయ్య జిల్లా ఎస్పీ విధ్యాసాగర్ నాయుడుని మర్యాద పూర్వకంగా కలసి పలు ప్రజా సమస్య లను ఆయన దృష్టికి తీసుకువెళ్లి సుధీర్గంగా చర్చించడం జరిగింది, సానుకూ లంగా స్పందించారు అని చెంగారి శివ ప్రసాద్ తెలియజేసారు.రైల్వే కోడూరు జనసేన సీనియర్ నాయకులు గల్లా మణి పాల్గొన్నారు.

# అనాధ పిల్లలను దత్తత తీసుకోండి



రామాపురం మేజర్ న్యూస్: తల్లిదండ్రుల కోల్పోయిన పిల్లలను అనాధ పిల్లలను దత్తత తీసుకొని వారికి కుటుంబ విలువలను తెలియ జేయాలని అన్నమయ్య జిల్లా శిశు గృహ మేనేజర్ సుప్రియ అన్నారు స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం జిల్లా శిశు గృహ ప్రత్యేక దత్తత విభాగం ఆధ్వర్యంలో అనాధబాల బాలిక సంరక్షణ అనే అంశంపై సమావేశం నిర్వహిం చారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలను ఎలా దత్త తీసుకోవాలి అనే పక్రియ పై తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రేమానురాగాలు కుటుంబ విలువలు తెలియపరచాడ మే సమావేశం ముఖ్య ఉద్దేశం అన్నారు పిల్లల స్పాన్సర్ షిప్ తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు ఈ సమావేశంలో వెలుగు ఏపిఎం దేవసేన శిశు గృహ సోషల్ వర్కర్ గాయత్రి వీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ కౌన్సిలర్ వారి సిబ్బంది మండల సమైక్య సభ్యులు విఓ సభ్యులు డ్వాక్రా మహిళలు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు చెప్పిందే చేస్తారు

## ముక్కా రూపానందరెడ్డి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిందే చేస్తారని ఉత్తి మాటలు చెప్పడని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సమయం నందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అంచులంచెలుగా పూర్తి చేస్తున్నారని ప్రజలు కూడా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. దీపావళిని దృష్టిలో ఉంచుకొని ఆయన మహిళలకు దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇవ్వబోతున్నారని అన్నారు. బాబు మాటల్లో నిజాయితీ సచలత ఉన్నదని ఆయన అన్నారు. రాష్ట్రంలో సువర్ణపాలనకు చంద్రబాబు పెట్టింది పేరు అని అన్నారు. రాష్ట్ర ప్రజలకు వైసీపీ చేసిన అరాచకాలకు ప్రజలు సరైన గుణపాఠం నేర్పారని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో ఇక్కట్లకు గురి అవుతున్న రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందు ఉంచేందుకు శక్తి వంచన లేకుండా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. ఇటీవల విజయవాడలో కురిసిన భారీ వర్షాలకు వరదలకు వయసును పక్కనపెట్టి వరద బాధితులకు విశేష కృషి చేశారని ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు ఉంచేందుకు తను కూడా బాబు బాటలోనే పయనిస్తానని ముక్కారూపానందరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 'ఈజ్ దట్ ఫ్రాగ్' పుస్తక ఆవిష్కరణ



నందలూరు, మేజర్ న్యూస్: లయన్స్ క్లబ్ మరియు వాకర్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో ఇవాళ గ్రామపంచాయతీ గ్రంథాలయ ము నందు " ఈట్ దట్ ఫ్రాగ్" పుస్తకం ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా లయన్ మన్నెం రామమోహన్ మాట్లాడుతూ ఈ పుస్తకము నందు ఒక రోజును పనుల పరంగా ప్రణాళిక బద్ధంగా ఎలా విభజించుకుని చేసుకుంటే సంపూర్ణమైన ఫలితం సాధించవచ్చు అన్న విష యాలు ఈ పుస్తకం చదవడం ద్వారా ఆచరించుకోవటానికి ఉపయోగపడు తుందని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ జయ భాస్కరరావు , లయన్ కుర్రా మణి యాదవ్, వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోడపోతుల రాము, ఉప్పు శెట్టి సుధీర్, లయన్ కొత్తపల్లి రాజా చారి, గంధం గంగాధర్, గుండు సురేష్, వాకర్ గాడి సునీల్ రెడ్డి పాల్గొన్నారు.

# భూకబ్జాదారుల లెక్కలు త్వరలో తేలుస్తాం

## నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్: గత వైసిపి పాలనలో బద్వేల్ పట్టణంలోని వైసీపీ నాయకులు నకిలీ పట్టాలు సృష్టించి భూకబ్జాలకు పాలుపడ్డారని వారి లెక్కలు త్వరలోనే తేలుస్తామని టిడిపి నియోజక వర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలనలో వైసీపీ నాయకులు ఎక్కడ ఐడితే అక్కడ నకిలీ ఇంటిపత్రాలు సృష్టించడమే కాకుండా కార్యాలయంలోని రికార్డు లన్నీ వారికి అనుకూలంగా వ్రాసుకుని విచ్చలవిడిగా భూకబ్జాలకు పాలు పడ్డారని అన్నారు. గత పాలనలో నిజమైన లబ్ధిదారులకు అటు రెవెన్యూ శాఖ గాని పోలీసు శాఖ గాని సహకరించకపోవడంతో వైసీపీ నాయకులు ఆడిందే ఆటగా పాడిందేపాటగా జరిగిందన్నారు. నిజమైన లబ్ధిదారులు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వారి బాధను వ్యక్తం చేసిన అటు రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ సహకరించకపోడంతో పట్టణంలో విచ్చలవిడిగా కొండలు గుట్టలు స్మశాన వాటికలు ఎవరికి నచ్చిన రీతిలో వారు నకిలీ పట్టాలు తయారు చేయించుకుని వందలాది ఎకరాలు భూ కబ్జాలు చేశారన్నారు. అంతేకాకుండా బి కోడూరు మండలంలో ఒక వైసీపీ నాయకుడు ఏకంగా పాఠశాల స్థలాన్ని నకిలీ పత్రాలు సృష్టించి బ్యాంకులో రుణాలు పొందారంటేఅప్పటి ప్రభుత్వంలో రెవెన్యూ అధికారులు వారికి ఎంత సహకరించారు అర్థం అవుతుంది అతమ స్థలాలు కబ్జా చేసిన వారితో ఇది అన్యాయం నిజమైన లబ్ధిదారులు మొరపెట్టుకున్నప్పటికీ వారిపై దాడులు చేయడమేకాకుండా గతంలో ఉన్న ఉన్నత పోలీసు ఉన్నత అధికారి అండదండలు ఉండడంతో వారిపైఅక్రమ కేసులు బనాయించి వారిని భయభ్రాంతులకుగురి చేసి వారి స్థలాలన్నీ కైవసం చేసుకున్న విషయం ప్రజలందరికీ తెలుసునని అన్నారు. గతంలో యువ నాయకుడు ప్రజాగళం పాదయాత్ర సందర్భంగా బద్వేలు పట్టణ పర్యటన సందర్భంగా బద్వేల్ పట్టణంలో వైసీపీ నాయకులు వందలాది ఎకరాలు భూ కబ్జాలు చేశారని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆక్రమణలపై విచారించి నిజమైన లబ్ధిదారులకు భూ కబ్జాదారుల నుంచి విముక్తి కలిగించి నిజమైన లబ్దిదారులకు వారి స్థలాలు అందజేస్తామని హామీ ఇచ్చారు అన్నారు.ఆయనఆదేశాల మేరకు ప్రస్తుత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో పట్టణంలో భూమి కబ్జాలకు పాల్పడిన వారిని నకిలీ పత్రాలతో సృష్టించిన వారిని కఠినంగా శిక్షపడేలా చేస్తామన్నారు. అదేవిధంగా అసలైన లబ్ధిదారులను ఇబ్బందులకు కలగజేసిన వారిని ఎలాంటి పరిస్థితుల్లో విడిచి పెట్టేది లేదని నిజమైన లబ్ధిదారునిది న్యాయం చేసేంతవరకు అహర్నిశలు టిడిపి పార్టీ కృషి కృషి చేస్తుంది ని తెలిపారు. టిడిపి ప్రభుత్వము వచ్చినప్పటి నుంచి నకిలీ పత్రాలతో భూకబ్జాలు చేసిన వారి సమాచారం వాటికి సంబంధించిన ఆధారాలని సేకరిస్తున్నామని త్వరలోనే వారందరి ఆటలు కట్టించి జైలుకు పంపడం ఖాయమని హెచ్చరించారు. గతంలో ఇంటి పట్టాలుపొందిన నిజమైన లబ్ధిదారులు రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్లి జెనేను ధ్రువీకరణ పత్రాలు కావాలని అర్జీలు పెట్టుకున్న అవి బుట్ట దాఖలు చేసి వైసిపి నాయకులకు లబ్ది పొందేలా రెవిన్యూ కార్యాలయ సిబ్బంది సహకరిం చిన వైసీపీ నాయకుల భూముల చిట్టా వాటికి సంబంధించి న సమాచారాన్ని సేకరించామని అధికారులు అక్రమాలకు పాల్పడి నట్లు నిరూపణ అయితే ఎంతటి వారినైనా విడిచి పెట్టేది లేదని అన్నారు. వైసీపీ నాయకులకు సహకరించిన రెవెన్యూ అధికారులను ఎట్టి పరిస్థితుల విపేక్షించేది లేదని హెచ్చరించారు. గతంలో కరెంటు మీటరు కావాలంటే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ మంజూరు చేసే అధికారం రెవెన్యూ డివిజనల్ అధికారికి ఉన్నప్పటికీ గత పాలకుల మెహర్బానీ కోసం వీఆర్వోలు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ మంజూరు చేసారని ఆ విధంగా అక్రమంగా విద్యుత్ మీటర్లు పొందిన లబ్ధిదారులను విచారణ చేపట్టి అక్రమంగా మీటర్లను పొందారని తేలితే అలాంటి విద్యుత్ మీటర్లన్నీ రాష్ట్ర ప్రభుత్వం నికి స్వాధీన పరుస్తామనిఆయన తెలిపారు. అవసరమైతే ఈ నకిలీ పట్టాలను నిగ్గు తేల్చేందుకు పోరానిక్సల్యాబ్ కైనా పంపించేందుకు వెనకాడమని అన్నారు. త్వరలో వీటన్నిటిపై సమగ్ర విచారణ జరిపి నిజమైన లబ్ధిదారులకు కబ్జాదారుల కబంధ హస్తాల నుండి విముక్తి పొందేలా చేస్తామన్నారు.ఈ కూటమి ప్రభుత్వం భూకబ్జాలకు పాల్పడిన వారి పై చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు బొజ్జ రోశన్న బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షులు వెంగల్ రెడ్డి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**బాధిత నిరుపేద కుటుంబాలకు, “ సంజీవిని పీఎం సహాయనిధి బాధితులకు చెక్కు అందజేసిన బీటెక్ రవి**



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పులివెందుల నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధిని పక్కనపెట్టి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం జరిగింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా సీఎం చంద్రబాబు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల విషయంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటు వెంటనే లబ్దిదారులకు అందజేయడం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా, బాధిత నిరుపేద కుటుంబాలకు, “ సంజీవిని” అని కొనియాడారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చునని ఈ సందర్భంగా బీటెక్ రవి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారి శాశ్వత కళ్యాణ ఉభయ దాతలకు ఆహ్వానం

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ : భూత భవిష్యత్తు వర్తమా కాలజ్ఞాన సృష్టికర్త ప్రపంచ ప్రసిద్దిగాంచిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం ఆలయ ప్రాంగణం నందు గోవిందమాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మాస కళ్యాణ మహోత్సవమును ప్రతి నెల శుద్ధ ద్వాదశి రోజున చేయుటకు నిర్ణయించడం జరిగినదని ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ,మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలియజేశారు ఈ కళ్యాణ మహోత్సవమును చేయించుదలచిన భక్తులు శాశ్వత చందాదారులుగా చేరుటకు లక్ష రూపాయలు నిర్ణయించడం జరిగినది కావున స్వామి వారి భక్తులు శాశ్విత ఉభయ దాతలుగా చేరుటకు స్వామి వారి పేరు మీద లక్ష రూపాయలు డిపాజిట్ ను చెల్లించి శాశ్వత ఉభయ దాతలుగా చేరి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని వారు తెలియజేశారు ఈ డిపాజిట్లను నేరుగా దేవస్థాన కార్యాలయం నందు కానీ దేవస్థానం వారి బ్యాంక్ అకౌంట్ నెంబర్లు ద్వారా చేయు వారు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఏపీజీబీ 0002023 అకౌంట్ నెంబరు 19129 001646, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో డిపాజిట్ చేయువారు యస్.బి.ఐ.యన్ 0012672 అకౌంట్ నెంబరు 30830543596 లో కానీ యూనియన్ బ్యాంక్ లో డిపాజిట్ చేయువారు యు.బి.ఐ.యన్. 0828611 అకౌంట్ నెంబరు 286110100004137 అను నంబర్స్ లో డిపాజిట్ చేసి తగు అచ్చు రసీదును పొందవచ్చునని పూర్తి వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ 9502986023,9652216023 కు ఫోన్ చేసి సంప్రదించగలరు అని వారు తెలియజేశారు

# అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను తప్పకుండా ఆదుకుంటాం

## ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ : అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు గురువారం మండల పరిధిలోని, గంగవరం పంచాయతీ నందు గల అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న వరి పొలాలను అగ్రికల్చర్ అధికారులు మరియు స్థానిక రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న పంటలకు తొందరగా నష్ట అంచనా వేసి రిపోర్ట్ తయారు చేసి పంపాలని అధికారులను ఆదేశించారు చాలా వరకు పంట కాలువలు పూడి పున్నాయని, కాలువ పూడికలను తొందరగా తీపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కమలాపురం మండలములో తూఫాన్ వల్ల వచ్చిన వర్షాల వల్ల దాదాపు 250 ఎకరాల వరకు వరి పంట దెబ్బతిందని, మొలకలు వచ్చాయని, ఈరోజు రేపటి లోగా ప్రభుత్వానికి ప్రాథమిక రిపోర్ట్ పంపిస్తామని, దెబ్బతిన్న పంటల వివరాలను ప్రభుత్వానికి వివరించి, రైతులకు పంట నష్ట పరిహారాన్ని త్వరగా ఇప్పిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమములో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి, మండల తాసిల్దార్ శివరాం రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి, పార్టీ నాయకులు,ఖాదర్ బాషా, రాఘవరెడ్డి, వాసుదేవ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి ,జంపాల నరసింహారెడ్డి ,రైతు సంఘం నాయకుడు ప్రభాకర్ రెడ్డి ,ప్రసాద్ రెడ్డి ఎల్లారెడ్డి ,సుబ్బరాయుడు కమలాపురం నియోజకవర్గ రైతు నాయకులు, స్థానిక రైతులు, అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ, జనసేన, మరియు బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా అర్బన్ మార్కెట్



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: పాత బస్టాండ్ ఆవరణంలో మెప్మా అర్బన్ మార్కెటును ప్రా రంభించిన జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చద్దిపిరాళ్ల భూపేష్ సుబ్బారామి రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు ఎన్ డివి కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమం లో భూపేష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డ్వాక్రా మహిళల అభివృద్ధికి ఎల్లపుడూ కట్టుబడి ఉంటుందని డ్వాక్రా మహిళల అభ్యున్నతికి ఎప్పటికి కృషి చేస్తామని తెలియ జేశారు.

# పుట్టగొడుగుల పెంపకం ఒక్కరోజు శిక్షణ




మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ద్వితీయ, తృతీయ సంవత్సర వృక్షశాస్త్ర విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా యోగివేమన విశ్వవిద్యాలయంలోని బయో టెక్నాలజీ ప్రొఫెసర్ చంద్రమతి శంకర్ పర్యవేక్షణలో పుట్టగొడుగుల పెంపకం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో కణజాల వర్ధన ప్రయోగశాలను పరిశీలించారు. మొదట చంద్రమతి శంకర్ విద్యార్థులకు పుట్టగొడుగుల పెంపక విధానాన్ని వివరించారు. తదనంతరం ముఖ్యంగా కోవిడ్ కారణంగా ప్రజలలో అధిక ప్రోటీన్లు, తక్కువ చక్కెరలు ఉండటం వల్ల డయాబెటిస్, హృద్రోగులకు చక్కటి ఆహారంగా పుట్టగొడుగులను ఆకర్షణ దృశ్య మంచి గిరాకీ ఉన్నందున పుట్టగొడుగుల పెంపక పరిశ్రమను కుటీర పరిశ్రమగా స్వయం సమృద్ధి పెంపొందించుటలో మహిళకు గృహనీలకు చక్కటి సదవకాశమును వివరించారు. తదనంతరం నిపుణులు దిలీప్ పుట్టగా పుట్టగొడుగుల పెంపకంలోనే వివిధ దశలను విద్యార్థులచే చేసి చూపించారు. తదనంతరం ప్రొఫెసర్ తుమ్మల చంద్రశేఖర్ కణజాల వర్ధన ప్రయోగ విధానాన్ని అనువర్తనాలను, అగ్రి సైన్స్ పార్క్ ల్యాబ్‌లో గల అధునాతన పరికరాలను వాటి పనితీరును వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి గారు విద్యార్థులను మరియు అధ్యాపకులను ప్రోత్సహిస్తూ పాఠ్యాంశాలలో నేర్చుకున్న అంశాలను ప్రయోగశాలలో పరిశీలించుట ద్వారా సులువుగా అర్థం కావడమే కాక పరిశోధనల పట్ల ఆకర్షితులు అవుతారని భావిశాస్త్రవేత్తలుగా ఎదుగుటకు క్షేత్ర పర్యటనలో చాలా అవసరం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పివి కృష్ణారెడ్డి మరియు భౌతిక శాస్త్ర అధ్యాపకులు వైస్ ప్రిన్సిపల్ శ్రీ సుభాన్ సాహెబ్ గారు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలి

**పక్కదారి పట్టకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి**
**రానున్న రోజుల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా నియంత్రణ చేయాలి**
**టిడిపి నేత మహమ్మద్ షబ్బీర్**



వేంపల్లె, మేజర్‌న్యూస్: చంద్రబాబు ఆశయాలకు అణుగుణంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుకను ప్రతి ఒక్కరూ దుర్వినియోగం కాకుండా, సద్వినియోగం చేసుకోవాలని టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ కోరారు. గురువారం స్థానిక టిడిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుకతో ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు సీఎం చంద్రబాబు ఎద్దుల బండ్లతో పాటు ట్రాక్టర్ ద్వారా సరఫరా చేసుకునేందుకు సౌలభ్యం కల్పించారన్నారు. అయితే కొందరు అదే అదునుగా భావించి ఇష్టానుసారంగా ఇసుకను డంపింగ్ చేసుకుంటున్నట్లు మండిపడ్డారు. అలాగే ఇంటి నిర్మాణం కోసం గునాదులకు కూడా ఇసుకను తోలుతున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో పాపాగ్ని నది జలాలు అడుగంటి పోయి ప్రజలకు తాగునీరు ఎద్దడి ఏర్పడే అవకాశం ఎంతైనా ఉందన్నారు. అలాగే రాత్రి వేళల్లో కూడా ఇసుకను అధిక శాతంలో తోలుతున్నట్లు ఆరోపించారు. వీటన్నింటిపై అధికారులు దృష్టి పెట్టాలని, వీటి నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా పాపాగ్ని నదిలో ఉన్న త్రాగునీరు బోర్ల దగ్గర ఇసుకను తోలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుకను ఇదేవిధంగా తరలిస్తాపోతే భవిష్యత్తు తరాలకు లేకుండా పోతోందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉదయం నుంచి సాయంత్రం వరకు సమయం కేటాయించి, రాత్రి వేళల్లో తోలకుండా, ఇసుక పక్కదారి పట్టకుండా కట్టిడి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పివి రమణ, ఫయాజ్, షరీఫ్, ఇలియాస్, వేణుగోపాల్ రెడ్డి, హైదర్ వలి, మదార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉర్దూ సెమినారుకు ప్యాట్రన్‌గా అమీర్ బాబు,చైర్మన్‌గా సత్తార్ ఫైజి ఎంపిక





కడప సిటి, మేజర్‌న్యూస్: 2024 అంజుమన్ తరఖి? ఉర్దూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 9.10, తేదీలలో కడప ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరగనున్న జాతీయ ఉర్దూ సెమి నారు కు ప్యాట్రన్ గా వి ఎస్ అమీర్ బాబు, చైర్మన్ గా సత్తార్ ఫైజి లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారని సంస్థ ప్రధాన కార్యదర్శి సయ్యద్ హిదాయతుల్లా తెలిపారు. వీరి ఎంపిక పట్ల పలువురు శుభా కాంక్షలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఆరు సంవత్సరాల తరువాత కడప లో మళ్లీ జాతీయ స్థాయిలో ఉర్దూ సెమినారు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉర్దూ విద్య, సాహిత్య, సాంస్కృతిక సమస్యలు పరిష్కా రం, మన బాధ్యతలు అన్న అంశంపై దాదాపు ఇరవై నాలుగు మంది పరిశోధకులు తమ పత్రాలు సమర్పించనున్నారు. ఏ పి తెలం గాణ, కెరళ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రల నుంచి ప్రముఖ ఉర్దూ సాహితి వెత్తలకు, కవులు, రచయితలు, సాహితి విమర్శకులు పాల్గొంటారని తెలిపారు ఈ రెండు రోజుల కార్యక్రమాలు. సెమినారు ప్రారంభోత్సవం,ఉర్దూ సావనీర్ ఆవిష్కరణ, సాయంత్రం జాతీయ స్థాయిలో ఉర్దూ కవి సమ్మేళనం, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రశంస పత్రాలు ప్రధానం చెస్తారని తెలిపారు. సెమినారు సలహాదా రుల కన్వీనర్ గా డాక్టర్ ఇక్బాల్ ఖుస్రూ ఖాద్రి సభ్యులు గా ప్రొఫెసర్ ఖాసీం అలి ఖాన్, డాక్టర్ వసివుల్లా బుక్తియారి, డాక్టర్ షాజియా బేగం లను ఎంపిక చేశారు. సెమినారు విజయవంతం చేయాలని ఎనిమిది కమిటీలు కన్వీనర్లు యాభైమంది సభ్యుల నుఎంపికచేశారు.అడ్వైజరి కమిటీ, ఆర్గనైజింగ్ కమిటీ, రిసెప్షన్ కమిటీ, సావనీర్ కమిటీ, ఫైనాన్స్ కమిటీ, ఫుడ్ కమిటీ, ముషాయిరా కమిటీ, ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో అంజుమన్ తరఖి? ఉర్దూ జిల్లాల శాఖలు ఉర్దూ ఉపాధ్యా యులు, ఉర్దూ లెక్చరర్లు ఉర్దూ భాష అభివృద్ధి స్వచ్ఛంద సంస్థలు, ఉర్దూ నిరుద్యోగులు, ఉర్దూ విద్యా ర్థులు, తల్లిదండ్రులు పాల్గొనాలని కోరారు

# పుట్టిన ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించాలి




చాపాడు మేజర్ న్యూస్ : పుట్టిన ప్రతి బిడ్డకు 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.ఓబులేసు తెలిపారు. ప్రపంచ పోలియో దినోత్సవంను గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు ఇప్పించడం వలన వచ్చే ఇమ్యూనిటీ జీవితాంతం బిడ్డకు రక్షణగా ఉంటుందని, ముఖ్యంగా పోలియో వ్యాధి సోకిన తర్వాత ఆ వ్యాధిని తగ్గించే మందులు లేవు కాబట్టి ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు, సిహెచ్ఓ మహాదేవ్ యాదవ్ మాట్లాడుతూ పోలియో పేరు వింటేనే ప్రజలు భయపడిపోయేవారని పిల్లలకు అంగవైకల్యం తెచ్చిపెట్టే వ్యాధి అని ఒకప్పుడు ఈ వ్యాధికి మందులు లేకపోవడంతో పోలియో నుండి పిల్లలను కాపాడుకోలేక పోయారని , ప్రస్తుతం ఈ వ్యాధికి వ్యాక్సిన్ వచ్చి భారతదేశం నుండి పారదోలారని పేర్కొన్నారు .పోలియోకు వాక్సిన్ కనుగొన్న శాస్త్రవేత్త జొనాస్ ఎడ్వర్డ్ సాక్ , ప్రపంచ పోలియో రహితంగా మార్చడమే దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు . అరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య మాట్లాడుతూ ఒకసారి పోలియో వైరస్ ప్రవేశించిందంటే దానిని నివారించే చికిత్సలు లేని కారణంగా ముందు జాగ్రత్తలతో పుట్టిన ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించాలని, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల వరకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయాలన్నారు .పోలియో చుక్కల మందు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి బుధవారం , ప్రతి శనివారం వ్యాధి నిరోధక కార్యక్రమంలో భాగంగా ప్రతి విలేజ్ హెల్త్ క్లినిక్ లో వేస్తారని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ సరస్వతీ, బాబురెడ్డి, ఫార్మసీ అధికారి సుభాషిణి, నర్సింగ్ అధికారి సావిత్రీ, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతీ. సిబ్బంది సునీత , శాంత కుమారి,నరేష్ , ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు పక్కన చెట్లను తొలగించిన సీఐ



కలసపాడు: మేజర్‌న్యూస్: మానవులు తమ జీవితాలు ఎలా ఉంటుందో అదే విధంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రోడ్డు మలుపులలో ఇరుపక్కల ఉన్న కంప చెట్లను గురువారం తొలగించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, కలసపాడు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలసపాడు మండలంలోని సింగరాయపల్లె వద్ద బుధవారం తుఫాన్, వాహనం మోటార్ సైకిల్ ను ఢీ కొట్టిన యాక్సిడెంట్స్ స్పాట్ ను పరిశీలించి కలసపాడు నుండి గంగాయపల్లి వరకు రోడ్డును పరిశీలించి రోడ్డుకు ఇరువైపులా గల చెట్లను జేసీబీ, ద్వార కంప చెట్లను తొలగించడం జరిగిందన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యగా పనులు చేపట్టామన్నారు.ఇటీవల కాలంలో పలు రకాల ప్రమాదాల నుంచి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటూ న్నారని స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసులు పేర్కొన్నారు ఇటీవల కాలంలో పలు రకాల యాక్సి డెంట్లు జరగడముతో పోరుమామిళ్ల సీఐ పోరమామిళ్ల సిఐ ఆదేశాల మేరకు కలసపాడు ఎస్సై చిరంజీవి ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రోడ్డు మలుపులలో ఉన్న కంప చెట్లను తొలగించడం జరిగిందన్నారు. కలసపాడు నుండి గంగాయపల్లి వరకు ప్రధాన గిద్దలూరు రోడ్డు ఇరువైపులా ఏపుగా పెరిగి దారికి అడ్డుగా ఉన్న జెసిబి లతో తొలగించడం జరిగింది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు కి కలసపాడు ఎస్సై చిరంజీవిలకు మండల ప్రజలు హర్షం తెలిపారు.

## సచివాలయాలను,పాఠశాలలను సందర్శించిన ఎంపిడిఓ




చెన్నూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రజలకు ఏ సమస్య తలెత్తినా వాటిని పరిష్కరించే బాధ్యత తమ పై ఉందని చెన్నూరు ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు అన్నారు. గురువారం మండలంలోని ఉప్పరపల్లి,శివాలపల్లి సచివాలయాలను,చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన సచివాలయంలోని పలు రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తేవాలన్నారు. అనంతరం ఎంపిపి పాఠశాలలను సందర్శించి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం తిన్నారు.

# మహిళలకు మగ్గం వర్క్ ట్రైనింగ్ టూల్ కిట్ పంపిణీ



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు మండలం కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ కడప వారి సహకారంతో స్థానిక గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు మగ్గం వర్క్ హ్యాండ్ ఎంబ్రాయిడరీ నందు ఉచిత శిక్షణ స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ నందిని, రైల్వే కోడూరు డిఆర్‌డిఏ వెలుగు ఏటీఎం వసుంధర ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కెనరా బ్యాంక్ మేనేజర్ నందిని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలని ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను మహిళలు వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. స్వయం ఉపాధి యూనిట్ పెట్టుకొనుటకు నిజాయితీగా ముందుకు వచ్చేవారికి రుణాలు అందించేందుకు కెనరా బ్యాంక్ ఎప్పటికీ ముందుంటుందన్నారు. డిఆర్‌డిఏ వెలుగు ఏ.పి. ఎం. వసుంధర మాట్లాడుతూ ప్రతి శుభకార్యక్రమంలో మగ్గం వర్క్‌తో చేయించుకున్న జాకెట్స్ వేసుకోవడం పరిపాటి అయినందున మగ్గం వర్క్ డిజైన్స్ కుట్టే వారికి బాగా డిమాండ్ ఉందని ఈ శిక్షణను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. జ్యూట్ బ్యాగ్, కాలంకారీ బొమ్మలు మగ్గం వర్క్ వంటి వృత్తుల ద్వారా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను డిజైన్లను ఆన్లైన్ మార్కెటింగ్ చేసుకొనుటకు అవకాశ ముందన్నారు. గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారథి మాట్లాడుతూ గతంలో కూడా ట్రస్ట్ తరపున మగ్గం వర్క్ శిక్షణ ఇచ్చామని వర్క్ ఆర్డర్లు కూడా ఇప్పించి మహిళలకు ఆదాయ అవకాశాలను కల్పిస్తామన్నారు. కెనరా బ్యాంక్ ఆర్సేటీ కడప కోఆర్డినేటర్ కె.సుధాకర్ రెడ్డి అతిథుల చేతుల మీదుగా శిక్షణ పొందు వారికి మగ్గం వర్క్ ట్రైనింగ్ టూల్ కిట్ లను పంపిణీ చేశారు. అనం తరం ట్రస్ట్ ఆధ్వర్యంలో అతిథులను శాలువా మేమేంటోలతో సత్కరించారు.

# చెరువును తలపిస్తున్న సిమెంట్ రోడ్డు



చిట్వేలి మేజర్‌న్యూస్ మండలం లో ముస్లిములు అత్యంత పవిత్రం గా భావించే దర్గా దగ్గర సింగనమాల వీధిలో సిమెంటు రోడ్డు చెరువును తలపిస్తూ ఉంటుంది దాదాపు కొన్ని సంవత్స రాల నుండి ఇక్కడ సమస్య ఉన్నప్పటికీ పరిష్కారం కనుగొనడం లో అధికారులు నాయకులు పూర్తిగా విఫలమయ్యారని చెప్పవచ్చు పరిసరా లు పరిశుభ్రంగా ఉండాలి నీరు నిల్వ ఉంటే వచ్చే సమస్యల గురించి అధికారులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసం౦ం లేదు ఆ పరిసరాల్లో నివసి స్తున్న కుటుంబాలు ఎలాంటి ఇబ్బం ది పడుతున్నాయి అనేది అంచనా వేసుకోవచ్చు సమస్య పరిష్కారం కోసం అక్కడ యువకులు సాక్షాత్తు ఉపముఖ్య మంత్రి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది ఆ ప్రాంతానికి అధికారులు వచ్చి కూడా అంచనా వేసినట్లు విశ్వసినీయ సమాచారము ఏది ఏమైనప్పటికీ కొన్ని సంవత్సరాల నుండి సాక్షాత్తు చిట్వేల్ టౌన్‌లోనే ఇలా సమస్యలు ఉంటే గ్రామాలలో కూడా ఇలాంటి సమస్యలు కోకోలాలుగా ఉంటాయని వాటి పరిష్కారం కోసం నాయకులు ఆ స్థాయిలో శ్రద్ధ చూపడం లేదని విమర్శలు ఉన్నాయి ఇప్పటికైనా తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి ప్రజా నాయకులు అధికారులు కృషి చేయాలని అక్కడ ప్రజలు ముక్తకంఠంతో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు కచ్చితంగా తమ సమస్య తీరుతుందని అందుకు ఆ స్థాయిలో నాయకులు కృషి చేస్తారని నమ్మకం ఉందని వారి విశ్వాసము

# విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

### - 9 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక




కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు గురువారం హైదరాబాదుకు చెందిన జెంట్రీల్యాబ్స్ కంపెనీతో ప్రాంగణ ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు. ముందుగా కంపెనీ హెచ్.ఆర్ నరేంద్ర వర్మ విద్యార్థులకు కంపెనీ గురించి వివరించి వారు ఎంపికయిన తరువాత చేయాల్సిన పని గురించి వివరించారు.తరువాత విద్యార్థులకు ఆన్ లైన్ ఎగ్జామ్ నిర్వహించి అందులో 63 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని,టెక్నికల్ రౌండ్ నిర్వహించి అందులో 42 మంది విద్యార్థులను ఎంపిక చేసుకుని, చివరిగా హెచ్.ఆర్ రౌండ్ నిర్వహించి 9 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు.ఎంపికయిన విద్యార్థులు సాఫ్ట్వేర్ డెవలపర్ గా పనిచేయాల్సి ఉంటుందని,వారికి రూ.3.6 లక్షల వార్షిక వేతనం ఉంటుందని ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్ తెలిపారు.ఎంపికయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,ప్లేసెమెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్, జెంట్రీ లాబ్స్ హెచ్‌ఆర్ నరేంద్ర వర్మ, బీటెక్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోండి



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామ సచివాలయం నందు గురువారం ఉదయం ఆధార్ క్యాంప్ ప్రారంభించడం జరిగింది గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలందరూ ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు 8 సంవత్సరాల లోపు పిల్లలకు కొత్త ఆధార్ కార్డు తీయడం జరుగుతుంది ఫోన్ నెంబర్ కి మొబైల్ లింక్, డేట్ అఫ్ బర్త్ చేంజ్, నేమ్ కరెక్షన్, అడ్రస్ చేంజ్, ఇలాంటి సేవలు తాత్కాలిక ఆధార్ కార్డు సెంటర్ నందు చేస్తున్నారని శుక్రవారం రోజు కూడా ఉంటుందని పెద్దపల్లి గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ హాస్టళ్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించండి

### పంచాయతీ ఈఓ ఎన్ఎస్‌యూఐ



పీలేరు మేజర్ న్యూస్ ప్రభుత్వ వసతి గృహాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి,విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టాలి అని పీలేరు పంచాయతీ ఈఓ గురుమోహన్ ఎన్.ఎస్.యూ.ఐ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ పీలేరులో ఉన్న ప్రభుత్వ వసతి గృహాల చుట్టుపక్కల ఉన్న అధ్వాన్నమైన పారిశుధ్య పరిస్థితులను ఈఓ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.ప్రభుత్వ వసతి గృహాల చుట్టూ చెత్తాచెదారం పేరుకుపోవడం, నిలిచిపోయిన నీరు, ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు కారణంగా అపరిశుభ్ర వాతావరణం ఏర్పడిందన్నారు. విద్యార్థులకు సురక్షితమైన ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని నిర్ధారించ డానికి తక్షణ చర్యలు తీసుకోవాలి అని ఈఓ విన్నవించుకున్నట్టు తెలియ జేశారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి సంపత్ కుమార్,అఖిల్, భరత్,చరణ్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



రామాపురం మేజర్ న్యూస్: మారుమూల గ్రామాలలో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కింగ్ హాస్పిటల్ వైద్యులు రుబీనా, హాజిర అన్నారు మండలంలోని నీలకంఠ రావు పేట మసీదు సందులో గురువారం ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని మండల మైనార్టీ నాయకుడు అయూబ్ ఖాన్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలకంఠరావుపేటలో మైనారిటీస్ పేదలు ఎక్కువగా ఉన్నారని వారి ఆరోగ్య కోసం తమ హాస్పిటల్ మేనేజ్మెంట్ తో మాట్లాడి ఇక్కడ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడంలో ఆయుబ్ ఖాన్ కృషి అభినందించదగినది అన్నారు మండల మైనార్టీ నాయకుడు ఆయుబ్ ఖాన్ మాట్లాడుతూ అడిగిన వెంటనే మారుమూల గ్రామంలో వైద్యం ఏర్పాటుకు సహరించిన కింగ్ హాస్పిటల్ వారికి ధన్యవాదాలు తెలిపారు అనంతరం డాక్టర్ రుబీనా డాక్టర్ హాజీరా కు స్కూల్ కమిటీ చైర్మన్ సయ్యద్ పీర్ కలిసి శాలువాలతో సత్కరించారు ఈ శిబిరంలో నీల కంఠరావుపేట చుట్టుపక్కల గ్రామాల నుండి 200 మంది పైగా పరీక్షలు చికిత్స చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శశికళ ఆశ వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు

# రాష్ట్ర క్రీడా పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపిక



నందలూరు మేజర్ న్యూస్: . స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ క్రీడల్లో భాగంగా ఎస్ జీ ఎఫ్ అండర్ 14 అండర్ 17 విభాగం లో క్యారమ్స్ పోటీల్లో నందలూరు హైస్కూల్ విద్యార్థులు తేజ కృష్ణ., పెంచలయ్య, నరసింహా, స్వర్ణ లత, వెంకట స్నేహ, మల్లికార్జున, మాలశ్రీ..రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలకు ఎంపికైనట్లు హెడ్మాస్టర్ ఎన్.శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ ఎస్.క్రిష్ణయ్య, అసిస్టెంట్ హెడ్ మాస్టర్ షేక్ రౌఫ్ బాష తెలిపారు. ఇటీవల బయనపల్లి చింతకొమ్మదిన్నెలో జరిగిన అండర్ 14 ఖోఖో పోటీల్లో ఉమ్మడి కడప జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన 7వ తరగతి విద్యార్థి నాగచైతన్య కూడా రాష్ట్ర జట్టుకు ఎంపికకావడం హర్షనీయమని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించి ఉత్తమ పౌరులుగా తయారు కావాలని కోరారు.

# జె.ఎన్.టి.యు చెస్ టీంకు మిట్స్ విద్యార్థిని ఎంపిక



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చదువు తున్న ఎం.నాగేశ్వరి (జె.ఎన్.టి.యు) యూనివర్శిటీ చెస్ టీంకు ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్న ఎం.నాగేశ్వరి జె.ఎన్.టి.యు యూనివర్సిటీ అనంతపూర్ టీంకు ప్రాతినిధ్యం వహిస్తుంద౦న్నారు. ఎంపికయిన విద్యార్థిని కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్,అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# రెవిన్యూ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

## పిజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి ... కలెక్టరు శ్రీధర్ చామకూరి ఆదేశం




మదనపల్లె,మేజర్ న్యూస్ : విధినిర్వహణలో చిత్తశుద్ధితో బాధ్యతగా పనిచేసి రెవిన్యూ శాఖ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.గురువారం మదనపల్లి టిటిడి కళ్యాణమండపం నందు సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మదనపల్లి డివిజన్ తహసీల్దార్లు, డీటీలు, సీనియర్ అసిస్టెంట్లు,మండల సర్వేయర్లు,వీఆర్వో,వీఆర్ఏలతో రెవిన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా ముఖ్యమంత్రి కార్యాలయం,సిసీఎల్ఏ కార్యాలయం పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు,వాటి పరిష్కారం, డివిజన్‌లో ఫ్రీహోల్డ్ రిజిస్ట్రేషన్స్ పరిశీలన,హైకోర్టు, ఆర్టిఐ, జాతీయ మానవహక్కులు,లోకాయుక్త కమిషన్ కేసులు,అభివృద్ధి కార్యక్రమాలలో భూసేకరణ,అలియనేషన్ ప్రతిపాదనలు, నాలా కేసులు,డివిజన్ స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ తీర్మానాలు వాటి అమలు,ఓటరు జాబితా సవరణ తదితర 27 అంశాలలో జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం ఉన్న రెవిన్యూ శాఖ జవాబుదారితనంతో పనిచేయా లన్నారు. రెవెన్యూ అధికారులు పనితీరు మెరుగుపరచుకొని సేవలలో వేగం,నాణ్యత,పారదర్శకత పాటించాలన్నారు.పనితీరులో ప్రమాణాలు పెంచుకొని మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు.వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే రెవెన్యూ శాఖకు మంచి పేరు వస్తుందని ఉద్బోధించారు.ఏలాంటి సమస్యనైనా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి పరిష్కరించడమే ధ్యేయం కావాలన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం,నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు.డివిజనులో ఫ్రీ హెూల్డ్ రిజిస్ట్రేషన్ భూముల పరిశీలనను సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో తాసిల్దారులు పటిష్టంగా నిర్వహిస్తున్నారని అభినందించారు.మదనపల్లి మున్సిపాలిటీలో మురుగునీటి శుద్ధి కార్యక్రమం కోసం భూసేకరణ అంశంలో అడ్డంకులు తొలగించుకుని వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ ఆయా అంశాల్లో తాహాసిల్దార్లు తమ పరిధిలో సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలి.రెవిన్యూ అంశాలలో లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మేఘస్వరూప్,సర్వే శాఖ జిల్లా అధికారి భరత్ కుమార్, తాసిల్దార్లు,డీటీలు,సీనియర్ అసిస్టెంట్లు,మండల సర్వేయర్లు, వీఆర్వో, వీఆర్ఏలు,కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# పన్నుల సేకరణ పై అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

### మున్సిపల్ కమిషనర్ రాముడు



పులివెందుల, మేజర్‌న్యూస్: పన్నుల సేకరణ పై అధికారులు, సిబ్బంది సమన్వయంగా పనిచేసినప్పుడే పురపాలక సంఘం అభివృద్ధి బాటలో ఉంటుంది అని మున్సిపల్ కమిషనర్ రాముడు ఆస్తి పన్ను,నీటి పన్ను,మరియు హౌసింగ్ విషయాలకు సంబంధించి సచివాలయం అడ్మిన్ మరియు అమెనీటి సెక్రటరీ లతో ఈ సాయంత్రం మున్సిపల్ కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అనధికార కొలాయిలను వెంటనే రెగ్యులర్ చేయించాలని అన్నారు.ఆస్తి పన్ను వంద శాతం వసూలుకు ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు.విదులయందు సిబ్బంది నిర్లక్షం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి. ఈ.చిదానంద రెడ్డి రెవెన్యూ అధికారి ముని కుమార్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో లోపాలున్నా స్పందించని అధికారులు

రైల్వే కోడూరు సూర్య మేజర్ న్యూస్ (రూరల్) రైల్వే కోడూరు మండలంలో అనంత రాజుపేట పంచాయతీలో, స్థానిక ఉపాధి హామీ సిబ్బంది నిర్లక్ష్య వైఖరికి కొన్ని వందల మామిడి, జామ చెట్లు నాటు కొని దెబ్బతిన్న నారాయణ రాజుపోడు రైతులు, వారికి సకాలంలో నీటికి టెక్నికల్ అసిస్టెంట్ బిల్లులు పెట్టని ఉపాధి హామీ సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనంగా జామ మామిడి కొన్ని ఎండి పోయినవి అని సిబ్బంది చెప్పారు. 2024 సెప్టెంబర్ 11,12 న జాతీయ ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో భాగంగా అనేక రకాల లోపాలు అనేకంగా ఉన్నా ఉన్నతాధికారులు స్పందించలేదని రైతులు ఆవేదనను వెలిబుచ్చారు. మామిడి, జామ చెట్లు కొన్ని బతికుండగానే అన్ని కాలిపోయినవి అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఫీల్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్ కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని వారు అన్నారు. జామ చెట్లు, మామిడి కొన్నింటికి కొన్ని బతికి వున్నాయని, మామిడి జామ చెట్లు, వాటికి బదులు మరల పూడుచు కుంటామని సిబ్బంది వినలేదని రైతులు అంటున్నారని వారు అన్నారు. అవి కొన్ని చనిపోవడానికి ప్రధాన కారణానికి టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ కారణమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఈ మండలంలో లేని వారికి తన సొంత వారికి పుల్లంపేట మండ లంలో ఉన్నవారికి, భార్యకు 070222 నెంబర్ పై జాబు కార్డు, భర్తకు 070093 నెంబర్ పై వేర్వేరుగా జాబు కార్డులు ఉండటంతో ఉపాధి హామీ సిబ్బంది పై ఏపీ డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా అధికారులు ఎవరు ఈ విషయంపై స్పందించలేదని బాధితుడు నరికే శివరామయ్య, రైతులు అన్నారు. గత సెప్టెంబరులో సామాజిక ఉపాధి తనిఖీల్లో భాగంగా ఏపిడి రవికుమార్‌కు, ఎంపీడీవో జాషువాకు తెలిపినా ప్రయోజనం లేకుండా ఉందని బాధితులు ఆవేదన చెందుతున్నారు.



ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్లు సామాజిక తనిఖీల్లో పచ్చి అబద్దాలతో ఏపీ డి ఓ ఎంపీడీవో ఎదుట చెప్పితే, అదే వారు విన్నారని రైతుల ఆవేదన పట్టించు కోవడంలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రమాదంశాత్తు కాలిపోయి నాయిని పచ్చి ఆబద్దాలతో ఉపాధి హామీ సిబ్బంది నమ్మబలికారు. ఈ పంచాయితీలో రైల్వే కోడూరు మండలంలో లేని వారికి, కువైట్‌లో ఉన్న వారికి, రామాలమ్మ గుడి నుంచి రామయ్య పాలెం వ్యవసాయ పొలాల వరకు బిల్లులు చేసి ఉన్నారు. వాటికి సంబంధించిన పూర్తి స్థాయిలో వివరాలు నరికే శివరామయ్య సేకరించారు.ఉపాధి పనులు చేయని వారికి కూడా బిల్లులు చేసి ఉన్నారని అన్నారు. దీనిపై సెప్టెంబర్ 11, 12న అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్‌కు, 2024 సెప్టెంబర్ 19వ తారీఖున స్థానిక ఎంపిడిఓ జాషువాకు ఆర్జీ మూల కంగా ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించలేదని నారాయణ రాజు పోడు గ్రామానికి చెందిన వ్యవసాయ రైతులు నరికే శివరామయ్య గ్రామస్తులు, రైతులు తెలిపారు. ఇకనైనా ఉన్నతాధికారులు చొరవ చూపి గ్రామస్తులను ఆదుకోవాలని వారు అన్నారు.

# ప్రజా సమస్యల కోసం కృషి చేస్తా : ఎం.పి.



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల ఎంపీ అవినాష్ రెడ్డి నివాసంలో గురువారం ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి పలు వినతులను స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. వాటిలో భాగంగా కొన్ని సమస్యలను సంబంధిత అధికారులకు తెలియపరచి మరికొన్నింటి సమస్యలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాలుగు నెలల గడిచిన కూడా ఇచ్చినటువంటి హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని, రాబోవు రోజులు మనవేనని ఎవరు అధైర్య పడవద్దు అని పార్టీని నమ్ముకున్న వారిని ఎప్పుడూ విడిచి పెట్టదని ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి తన నివాసం వద్దకు వచ్చిన ప్రజలకు భరోసా కల్పించి వారి సమస్యల పట్ల పరిష్కారాన్ని చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడిన వారిని వదిలిపెట్టం

### జిల్లా టిడిపి అధ్యక్షుడు చమర్థి జగన్మోహన్ రాజు

తంబళ్లపల్లె మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం, కన్నెమడుగు పంచాయతీ కె రామిగానిపల్లె కు చెందిన గోపాలకృష్ణ పై దాడి చేసిన వైకాపా నాయకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు హెచ్చరించారు. గురువారం ఆయన తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి, సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడుతో కలిసి తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోపాలకృష్ణ ను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిపై మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్యను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో పెద్దిరెడ్డి కుటుంబం అండతో వైకాపా నాయకులు రెచ్చిపోతున్నారని మా కార్యకర్తలపై దాడులకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరికలు జారీ చేశారు. పెద్దిరెడ్డి కుటుంబం తంబళ్లపల్లెను బెదిరించాలని చూస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. వారి వెంట టిడిపి నాయకులు రెడ్డప్ప రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, ఉత్తమ రెడ్డి,బేరి శ్రీనివాసులు, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్య క్షుడు నరసింహులు, సామిరెడ్డి, వికలాంగుల సంఘం అధ్యక్షుడు రామాంజులు, ధనశేఖర్, నాగేంద్రనాయుడు, రామలింగారెడ్డి, సుధా కర్ రెడ్డి, కన్నమడుగు బాబు, రామచంద్రారెడ్డి, సోమశేఖర్, ఆనంద్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



18
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గత 18 సంవత్సరాలుగా దిగ్విజయంగా
నడుపబడుతున్న నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.

కడప జిల్లా : కడప, ఎర్రముక్కపల్లె, రిమ్స్, వ్యవసాయం, ప్రొద్దుటూరు రూరల్ అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, జమ్మలమడుగు అర్బన్, పోరుమామిళ్ళ రూరల్, దువ్వూరు, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, కొండాపురం, మైలవరం, పెద్దముడియం, బి. కోడూరు, కాశినాయన,

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం మండల పరిధిలోని కడప తాడిపత్రి ప్రధాన రహదారిపై పందిళ్లపల్లి వద్ద శ్రీ భైరవేశ్వర ఆలయ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయా లయ్యాయి ఆ విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసుల సహకారంతో స్థానిక ప్రభుత్వాసులకు తరలించారు మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్ తరలించారు. క్షతగాత్రుడు మొలకవారిపల్లెకు చెందిన చింతకుంట రవిశంకర్ రెడ్డి(50)గా పోలీసులు గుర్తించారు. 108ద్వారా కడప రిమ్సు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు ఓ సిమెంట్ కంపె నీలో ప్రొక్లైనర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నట్లు సమాచారం.

## లివర్ వ్యాధి సమస్యతో బాధపడుతున్న చిన్నారి

### సాయం చేసే హృదయాల కోసం ఎదురుచూపు



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్: సింహాద్రిపురం మండలం పైడిపాలెం గ్రామానికి చెందిన మమ్మద్ రఫీ కుమారుడు లివర్ వ్యాధితో బాధపడుతూ ఉండడంతో ఆసుపత్రుల్లో ఆపరేషన్ చేసేందుకు రూ. 20 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. దీంతో మహమ్మద్ రఫీ తన కుమారుడి లివర్ ఆపరేషనుకు రూ. 20 లక్షల ఖర్చు అవుతుందని హృదయం గల దాతలు ఒక్క రూపాయి నుండి మీకు తోచినంత సహాయం చేసి చిన్న పిల్ల వాన్నికాపాడాలని కోరారు. పిల్లవాని ఆపరేషన్ అయ్యే ఖర్చు ప్రభుత్వము భరించాలని, ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ పిల్లవాన్ని ఆపరేషన్ కు హృదయపూర్వక సహాయం అందించాలంటే ఫోన్ పే నెంబర్, గూగుల్ పే నెంబర్6304449260 నంబరుకు వేసి దాతృత్వాన్ని చాటుకోవాలని ఆయన కోరారు.

## ఆపదలో ఆదుకొనే పసుపులేటి తనయులు



రాజంపేట, మేజర్‌న్యూస్ పసుపులేటి సరస్వతమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ ఈ పేరు వినగానే మొదటగా గుర్తొచ్చేది సహాయం. ఎక్కడ ఏ ఆపద వచ్చినా అక్కడ ట్రస్టు సభ్యులు ప్రత్యక్షమై తగిన సహకారం అందించడం పసుపులేటి సరస్వతి ఫౌండేషన్ ట్రస్ట్ గొప్పదనం. తమ వద్దకు సహాయం కొరకు వచ్చిన ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా మేము వున్నాం అంటూ ఈ పసుపులేటి సరస్వతమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ వారిని ఆదుకోవడం జరుగుతుంది. వీరి సహాయ సహకారాలు పునర్జన్మ లాగే బాధితులకు వుంటాయి. పసుపులేటి సరస్వ తమ్మ మెమోరియల్ ఫౌండే షన్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి పవన్ కుమార్ ఆపదలో వున్న వారికీ సేవ చేయడం మాకు సంతృప్తి వుంటుంది అని అంటూ ఉంటారు. తన తండ్రి మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్యని ఆదర్శంగా తీసుకోని తండ్రి గారు నడిచిన బాటలోనే నడుస్తూ బడుగు బలహీన వర్గాలకు సేవలు అంది స్తున్న పసుపులేటి పవన్ కుమార్ ఎందరో పేదల హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తమ ట్రస్టును సంప్రదిస్తే వారికి అవసరమైన సాయం అందిస్తామని ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి పవన్ కుమార్ తెలియజేశారు.

## హెల్మెట్ వాడకం తప్పనిసరి



చిట్వేలి మేజర్‌న్యూస్: అన్న మయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేల్ సబ్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న రఘురాం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పిల్లల పట్ల తల్లిదండ్రుల అప్ర మత్తంగా ఉండాలని 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు బైకులు నడప కూడదని కచ్చితంగా ప్రతి ఒక్కరూ లైసెన్సు ఉండాలని వాహనం డ్రైవింగ్ చేసేటప్పుడు ఎవరు కూడా మత్తు సేవించకూడదని హెచ్చరించారు చిట్వేలి లో స్పీడ్ గా బైకులు డ్రైవింగ్ చేసిన మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆడపిల్లలను ఎవరైనా సరే అసభ్యంగా వారితో మాట్లాడిన ఉపేక్షించే ప్రశ్న లేదని హెచ్చరించారు ముఖ్యంగా వాహనాన్ని నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ఇంటదగ్గర వాహనంలో బయలు దేరేటప్పుడు కుటుంబం ఉంది అని గుర్తుంచుకొని వాహనాలను నడపాలని కోరారు

## వ్యక్తిపై దాడి కేసు నమోదు

చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్న మండెం మండలంలోని దిగుబొట్టి వీడు గ్రామపంచాయతీకి చెందిన రామాపురం నీకి చెందిన మోడీ నాగరాజుకు సంబంధించిన సర్వేనెంబర్ 9/4లో ఎకరా 60 సెంట్లు భూమిని నాగరాజుకు తెలియకుండా సుంకరాపు రమణయ్య ఆన్లైన్ చేసుకున్నాడని ఆ భూమి విషయంపై మోడీ నాగరాజు కోర్టును ఆశ్రయించగా ఇంజక్షన్ ఆర్డర్‌ని కోర్ట్ నుండి తీసుకువచ్చి కోర్టు ఉత్తర్వుల మేరకు బోర్డు నాటడంతో తన పొలంలో బోర్డు నాటాదని ఆంజనేయులు శ్రీనివాసులు తిరుపూరు నాగరాజు పై దాడి చేసి నిన్ను చంపేస్తాం అని బెదిరించి ఘర్షణకు దిగారని అలాగే అక్కడికి వచ్చినటువంటి విలేకరిపై దాడి చేశారనిమోడంనాగరాజు చిన్నమండెం పోలీస్ స్టేషన్ కు పోయి అక్కడ తనపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయించి నట్లు పోలీసులు తెలిపారు ఈ ఘర్షణపై చిన్నమండెం ఏఎస్ఐ రఘురామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గేటు ఏర్పాటు

### సూర్య దినపత్రిక వార్తకు స్పందన



అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం జిల్లాలోని అతి ముఖ్యమైన పాఠశాలగా గుర్తింపు పొందిన చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమస్యలు గురించి సూర్య దినపత్రికలో వార్త ప్రస్తుతం అయిన విషయం పాఠకులకు విధితమే. అసౌకర్యంగా ఉన్న వంటశాల, మరుగుదొడ్లు విద్యార్థులకు తగినంత స్థాయిలో లేకపోవడం ముఖ్యంగా పాఠశాల గేటు లేకపోవడం మొదలైన విషయాలు ప్రముఖంగా ప్రచురితమైనవి జిల్లా పరిషత్ పాఠశాల చైర్మన్ మరియు పాఠశాల యాజమాన్యం తక్షణమే స్పందించి విద్యార్థులకు అసౌకర్యంగా ఉందని భావించి పాఠశాలకు గేటు ఏర్పాటు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు పాఠశాల చైర్మన్ శివ శంకర్ రాజు మాట్లాడుతూ కచ్చితంగా తమవంతుగా పాఠశాలలో సౌకర్యాలు కల్పనలో కృషి చేస్తానని అందుకు కొంత సమయం పడుతుందని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన సూర్య దినపత్రికకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పీలేరు జట్టు ప్రథమ స్థానం



పీలేరు మేజర్ న్యూస్ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల అండర్ 17 జరిగిన వాలీబాల్ పోటీలలో బాలుర విభాగం నుంచి చిత్తూరు జిల్లా తరఫున పీలేరు కు చెందిన ఏపీ టిడబ్ల్యూ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థి బి హేమంత్ కుమార్ నాయక్ జట్టుకు నాయకత్వం వహించి ప్రథమ స్థానంలో విజేతగా నిలిచి బహుమతిని అందు కున్నారు అని ఆ పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్ రావు గురువారం తెలిపారు. ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల నుండి 26 బాల బాలికల జట్లు పాల్గొన్నాయి అనంతపురం జిల్లాలోని హిందూపురం మద్దిరెడ్డిపల్లి లో ఈ పోటీలు ఉత్కంఠ భరితంగా జరిగాయి. బుధవారం ముగింపు కార్యక్రమం జరిగింది. చిత్తూరు జిల్లాకు ప్రాతినిధ్యం వహించి ప్రథమ స్థానంలో నిలవగా గుంటూరు జిల్లా ద్వితీయ స్థానంలో, విశాఖపట్నం తృతీయ స్థానంలో నిలిచింది. అత్యంత ప్రతిభ కనపరిచిన పీలేరు విద్యార్థి హేమంత్ కుమార్ నాయక్ ప్రథమ విజేతగా నిలిచి అధికారుల నుండి బహుమతిగా షీల్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా పిఈటి ఎస్ ప్రదీప్ మరియు సిబ్బంది అభినందించినట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు తెలిపారు .

## సొంత నిధులతో దారి క్లియర్



రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ వెంకయ్యస్వామిగుడి దగ్గర నుండి గుర్రప్పపాలెం పోవు దారిని సొంత నిదులతో బత్యాల శుభ్రం చేయించారు. రైల్వేకోడూరు పట్టణం వెంకయ్యస్వామి దేవాలయం దగ్గర నుండి గుర్రప్ప పాలెంకు పోవు దారి నడవడానికి వీలు లేకుండా పంచాయతీలోని పారిశుధ్య కార్మికులు చెత్తను అడ్డదిడ్డంగా తోలడంతో ఆ గ్రామస్తులు గురువారం నాడు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ని కలసి వారి సమస్యను ఆయన దృష్టికి తీసుకు రాగా స్వయంగా ఆయనే ఆ ప్రదేశాన్ని సందర్శించి జెసిబి ని ఏర్పాటుచేసి ఆ చెత్తను సొంత నిధులతో క్లియర్ చేయించారు. ఈ సందర్భంగా గుర్రప్పపాలెం గ్రామస్తులు బత్యాలకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, గుర్రప్పపాలెం గ్రామస్తులు, పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 14 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### కడప డిఎఫ్ఓ వినీత్ కుమార్



సిద్దవటం మేజర్ న్యూస్ సిద్దవటం రేంజ్ లోని గొల్లపల్లి బీటులో 14 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకొని ముగ్గురు స్మగ్లర్లను అరెస్ట్ చేసినట్లు డిఎఫ్ఓ వినీత్ కుమార్ తెలిపారు. సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ గొల్లపల్లి బీటులోని ,సాలుపెంట ప్రదేశంలో అటవీశాఖ సిబ్బంది కూంబింగ్ నిర్వహిస్తుండగా స్మగ్లర్లు 14 ఎర్రచం దనం దుంగలు మోసుకొని వెళ్తున్నారన్నారు. అటవీశాఖ సిబ్బంది దాడులు నిర్వహించి చాపాడు మండలానికి చెందిన హబీబుల్లా, తమిళనాడుకు చెందిన గోపి,తీర్థగిరి ని అరెస్ట్ చేశారని, చాపాడు మండలానికి చెందిన జాకీర్ అనే వ్యక్తి పరారయ్యాడన్నారు. పట్టుబడిన స్మగ్లర్ల వద్ద నుంచి 14 ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకుని అటవీశాఖ కార్యాలయానికి తీసుకొని రావడం జరిగిందన్నారు. పట్టుబడిన దుంగల బరువు 384 కేజీలు బరువు ఉంటాయని సుమారు రూ. లక్ష 6 వేల 686 వందలు విలువ చేస్తాయన్నారు. ప్రపంచంలోనే అత్యంత విలువైన ఎర్రచందనం ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా స్థానికులు స్మగ్లర్లకు సహకరించవద్దని తెలిపారు. అటవీ సంపద పరిరక్షణకు స్థానికులు అటవీశాఖ అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డిఎఫ్ఓ స్వామి వివేకానంద, రేంజర్ కళావతి, డిప్యూటీ రేంజర్ ఓబులేసు, సెక్షన్ అధికారి సురేష్ బాబు, ఫారెస్ట్ బీటు అధికారులు మధు, విశ్వనాథ్, పెంచల్ రెడ్డి అసిస్టెంట్ బీటు అధికారులు హైమావతి, ప్రొటెక్షన్ వాచర్లు, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాసరచన పరీక్ష నిర్వహించిన ఎస్సై



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం పోరుమామిళ్లలోని జెడ్పీ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన పరీక్ష నిర్వహించినట్లు పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

# డిసెంబర్ 8 న విద్యార్థులకు భవద్గీత కంఠస్థ పోటీలు



కడప ఎర్రముక్కుపల్లె, మేజర్‌న్యూస్: ఓం నమో వెంకటేశాయ తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ కడప జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 8వ తేదీ గీతా జయంతిని పురస్కరించుకుని ఉదయం 9 గంటల నుండి విద్యార్థిని విద్యార్థులకు భగవద్గీత ఆరవ అధ్యాయం ధ్యాన యోగం మీద పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ధార్మిక సభ్యులు కె విజయ బట్టర్ స్వామి, డాక్టర్ చింత కుంట శివారెడ్డి, రామ్ మహేష్, వై దామోదర్ రెడ్డి వెంకట్ రెడ్డి లక్ష్మి ప్రసన్న, ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు, ముని కుమార్ లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు అలాగే సంపూర్ణ భగవద్గీత మీద పోటీలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఆరు ఏడు తరగతు లు మొదటి విభాగంగా 8 ,9 తరగ తులు రెండవ విభాగంగా ధ్యాన యోగం మీద విద్యార్థులకు శ్లోక కంఠస్థ పోటీలు ఉంటాయని అలాగే సంపూర్ణ భగవద్గీత మీద 18 సంవత్సరాల లోపు వారు జూనియర్ విభాగంగా 18 సంవత్సరాలు పైబడిన వారు సీనియర్ విభాగంగా పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు కనుక పాఠశాల యాజమాన్యాలు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా ఆహ్వానిస్తు న్నామన్నారు ఈ పోటీలు కడప నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న శ్రీ కోదండ రామ స్వామి దేవాలయంలో జరుగుతాయని తెలిపారు

## నాలుగవ రోజు భాగవత సప్తహ పఠనం



పులివెందుల అర్బన్,మేజర్ న్యూస్ పులివెందుల పట్టణ పరిధిలోని గీతా మందిరంలో గురువారం నాలుగవ రోజు కొనసాగుతున్న భాగవత సప్తహ పఠనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సాయంకాల సమయాన విశ్రాంత తెలుగు పండితులు శ్రీ పాలెం లక్ష్మీనారాయణ వామన చరిత్ర ఘటంపై ఉపన్యాసం నిర్వహించారు. వాటిలో భాగంగా శ్రీమద్భగవద్గీత ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో ఈనెల 27 వరకు సాయింత్రం 5 గం నుంచి 6.30 వరకు కొనసాగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భూమిరెడ్డి శ్రీనాథ్ జన్మదిన వేడుకలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఏపిడబ్ల్యూజె ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా గౌరవాధ్యక్షుడు భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక పులివెందుల రోడ్డులోని ఆర్మీ చాయ్ లో జర్నలిస్టుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు చేపట్టారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిజం ద్వారా సామాజిక సేవలతో పాటు జర్నలిస్టు సమస్యలపై నిరంతరం పోరాటం చేసే భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. ఎల్లవేళలా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెన్నికాయిట్ అధ్యక్షుడు రవికుమార్, సీనియర్ పాత్రికేయులు బాలం గోపాల్, ఎస్ఎం బాషా, ఏపిడబ్ల్యూజె మండల అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, కార్యదర్శి బాలం జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సదస్సు కార్యక్రమం




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : సిడిఎస్ పియూఎన్‌జిఓ పులివెందుల ఆధ్వర్యంలో జిల్లా జడ్జి చే అడ్వకసి మీటింగ్ మరియు న్యాయ సదస్సు ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జడ్జి బాబా ఫకృదిన్ మాట్లాడుతూ కమ్యూనిటీ వర్కర్లు పడుతున్న ఇబ్బందులు గురించి అలాగే వారి చేస్తున్న పనుల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది . వారి సమస్యలు విన్న తర్వాత జిల్లా జడ్జి కమ్యూనిటీ సభ్యులకు అందరూ గ్రూపుగా ఉంటే డ్వాక్రా ద్వారా వారికి రుణాలు కూడా ఇప్పిస్తామని జిల్లా జడ్జి హామీ ఇచ్చారు. అలాగే టిఐ ద్వారా కమ్యూనిటీ వర్కర్లకు చేస్తున్న సర్వీసుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి బాబా ఫకృదిన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏసురత్నం, ప్రాజెక్టు మేనేజర్ వలి, డాక్టర్ శాంత కుమార్, ఐ సి టి సి కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, బాదల్ వలి, సి డి యస్ సిబ్బంది ఈ అడ్వకసి మీటింగ్‌లో పాల్గొన్నారు.

# పోలియో రహిత దేశంగా భారత్ ముందడుగు

### ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.లక్ష్మయ్య




కమలాపురం, మేజర్‌న్యూస్: స్థానిక సి ఎస్ఎస్ఆర్, ఎస్ఆర్ ఆర్ఎమ్ డిగ్రీ పీజీ కళాశాల, కమలాపురం నందు ఈరోజు ప్రపంచ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ మరియు ఎన్ సి సి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. పోలియోకు వ్యతిరేకంగా వ్యాక్సిన్ అభివృద్ధి చేసిన జోనాస్ సాల్క్ కు గుర్తుగా రోటరీ ఇంటర్నేషనల్ ప్రపంచ పోలియో దినోత్సవాన్ని ఈ సందర్భంగా కమలాపురంలోని మార్కెట్ వరకు ర్యాలీగా విద్యార్థులందరూ పోలియోకు వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ మార్కెట్ దగ్గర మానవహారంగా ఏర్పడి ప్రజలకు పోలియో గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. ఎమ్.లక్ష్మయ్య మాట్లాడుతూ భారతదేశంలో 1995లో పోలియో నిర్మూలించే లక్ష్యంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది అప్పటినుండి ఇప్పటివరకు క్రమం తప్పకుండా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భారతదేశం లో పోలియో అనేది లేకుండా చేయాలని దృఢ సంకల్పంతో ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ఆనందదాయకమని అన్నారు అయితే దీనికి ప్రజల సహకారం కూడా చాలా అవసరమని తెలియజేశారు. సి. అయ్యవారప్ప మాట్లాడుతూ భారతదేశం పోలియో రహిత దేశంగా చేయడానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ముందుకు అడుగులు వేయాలని, నేటి బాలలే రేపటి పౌరులు కనుక వారి భవిష్యత్తు బంగారు మయంగా ఉండాలంటే ప్రతి శిశువుకు పోలియో చుక్కలు వేయించాలని ఇది మన అందరి కనీస కర్తవ్యం అని అన్నారు. ఎన్ సి సి అధికారి లెఫ్టినెంట్ పి. ప్రదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో పోలియో క్రమక్రమంగా తగ్గిపోతూ పోలియో రహిత దేశంగా మారడం చాలా సంతోషకరమైనటువంటి విషయం. ప్రపంచ ఆరోగ్య సంస్థ భారత్ ను 2014లో పోలియో రహిత దేశంగా ప్రకటించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# 25 నుంచి పశు గణాంకాల సర్వే ప్రారంభం

### పులివెందుల డివిజన్ పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కే.మంగేశ్వర రావు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గ పరిధిలో పులివెందుల పశుసంవర్ధక శాఖ డివిజన్ పరిధిలో ఈనెల 25వ తేదీ నుంచి 2025 ఫిబ్రవరి 28వ తేదీ వరకు దాదాపు నాలుగు నెలల పాటు పశు గణాంకాల సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పులివెందుల డివిజన్ పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె . మంగేశ్వరరావు తెలిపారు. పులివెందుల డివిజన్ పరిధిలోని రైతులు, పశువుల యజమానులు తమ ఇళ్ల వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లకు తమ పశువులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అలాగే పశుసంవర్ధక శాఖ సహకారంతో ఈ కార్యక్రమాన్ని మొదలు పెడుతున్నామన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఈ కార్యక్రమాన్ని చేపడతారని ప్రస్తుతం 21వ పశుగణాంకల సర్వే ప్రారంభమవుతుందని తెలిపారు. వీటి ఆధారంగా ప్రభుత్వం నుంచి ప్రస్తుత పశుసంవర్ధక శాఖ కు, పశువుల అభివృద్ధికి నిధులు మంజూరు అవుతాయన్నారు .వివిధ పథకాలు రూపొందించడానికి, ప్రణాళికలు తయారు చేయడానికి చాలా అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు. అంతేకాక పశువుల సంరక్షణకు ప్రభుత్వం ఏమేం చేయాలో తగిన చర్యలు తీసుకుంటుంది అన్నారు. కావున రైతులు పశువుల యజమానులు తమ ఇంటి వద్దకు వచ్చే పశుసంవర్ధక శాఖ సిబ్బందికి పూర్తి సమాచారాన్ని అందజేసి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

# మినుము పంట పరిశీలన

### సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గంగవరం గ్రామంలో పర్యటించి మినుము పంటను పరిశీలించడం జరిగింది. ఈ మినుము పంటలో అధిక వర్షాల వలన పంటలో పసుపు వర్ణం ఆకులు రావడం గమనించి మినుము పంటలో పై పాటుగా 19:19:19 ఎరువు 1 కేజీ ఎకరాకు మరియు ఫార్ములా 4 ను 2గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయడం వలన పోషకాలు మొక్కలకి అంది పంట పెరుగుదలకు దోహద పడుతుందని తెలియచేశారు. మినుము పంటలో రసం పీల్చు పురుగుల నివారణకు గాను ఫిప్రోనిల్ మరియు ఇమిడా క్లోప్రిడ్ మందు ను 100 గ్రాములు ఎకరాకు కలిపి పిచికారి చేసి వైరస్ తెగుళ్లను నివారించాలని సూచించారు. అధిక వర్షాల వలన వరి పంట నేలకు ఒరిగి కింద పడిపోవడం జరిగిందని తెలిపారు. రైతులు వరి పంటలో పడిపోయిన దుబ్బులను నిలబెట్టి గుంపులుగా కట్టాలని సూచించారు.అలాగే గింజ మొలకెత్తకుండా మరియు రంగు మారకుండా 50 గ్రాములు ఉప్పు ను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి వ్యవసాయ విస్తరణ అధికారి పి.దస్తగిరి గ్రామ వ్యవసాయ సహాయకుడు వెంకటకృష్ణ గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.